నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక
సూర్యాపేట మంగళవారం 06-05-2025 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 4 సంచిక:64 పేజీలు: 4 వెల: రూ.1/-

## ఇంగ్లండ్ పర్యటనకు భారత్-ఎ జట్టు..

ఇంగ్లండ్‌తో జరగనున్న కీలకమైన ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు, భారత సీనియర్ జట్టుకు అవసరమైన సన్నాహకాలను అందించేందుకు భారత్-ఎ జట్టు ఇంగ్లండ్ పర్యటనకు సిద్ధమవుతోంది. భారత్-ఎ జట్టులోని తొలి బృందం మే 25న ఇంగ్లండ్‌కు బయలుదేరే అవకాశాలున్నాయి. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ

## జాతీయ రహదారుల విస్తరణతో
# అభివృద్ధికి బాటలు

### - కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

- తెలంగాణలో రూ.2 లక్షల కోట్ల హైవే పనులు: గడ్కరీ
- రాబోయే 3-4 ఏళ్లలో ప్రాజెక్టుల పూర్తికి ప్రణాళిక
- ప్రస్తుతం రూ. లక్ష కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం
- 2014 నుంచి రెట్టింపైన జాతీయ రహదారుల పొడవు
- కీలక ఎక్స్‌ప్రెస్‌వేలతో తగ్గనున్న ప్రయాణ సమయం, పెరగనున్న ఉపాధి



హైదరాబాద్,మే5,(నిజం చెపుతాం) రాబోయే మూడు, నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ. 2 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం ప్రకటించారు. ఈ భారీ ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు సంపూర్ణంగా మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో రూ. 3,900 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం




ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే హైవే ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయని గడ్కరీ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పుంజుకుంటుందని, యువతకు ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని, రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. రద్దీ తగ్గడం, తక్కువ ఖర్చుతో ప్రయాణం సాధ్యపడటం, లాజిస్టిక్స్ సామర్థ్యం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని, తద్వారా రాష్ట్ర మౌలిక సదుపాయాల రంగంలో ఇదో కీలక ముందడుగు అవుతుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని గడ్కరీ స్పష్టం చేశారు. 2014లో తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించే నాటికి తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు 2,511 కిలోమీటర్లు ఉండగా, ప్రస్తుతం అది దాదాపు రెట్టింపై 5,000 కిలోమీటర్లకు చేరిందని గడ్కరీ గుర్తుచేశారు. "తెలంగాణలో ఇప్పటికే రూ. 1.5 లక్షల కోట్ల పనులు పూర్తిచేశాం. కానీ ఇది ఆరంభం మాత్రమే. రాబోయే 3-4 ఏళ్లలో మరో రూ. 2 లక్షల కోట్ల విలువైన పనులు చేపడతాం. ఇవి కచ్చితంగా తెలంగాణ రూపురేఖలను మారుస్తాయని నేను విశ్వసిస్తున్నాను," అని ఆయన అన్నారు.

మిగతా 10వ పేజిలో..

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి
# ఏమాత్రం బాగాలేదు

- ఢిల్లీకి వెళితే అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదన్న సీఎం
- బజారులో మనల్ని ఎవరూ నమ్మడం లేదని వ్యాఖ్య
- ధరలు పెంచకుండా కొత్త కోరికలు నెరవేరవన్న సీఎం
- దొంగల్లా చూస్తున్నారు: తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై రేవంత్ రెడ్డి



10

హైదరాబాద్,మే5,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఏమాత్రం బాగాలేదని, తెలంగాణకు అప్పు పుట్టడం లేదని అన్నారు. రాష్ట్రానికి అప్పు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు కోసం ప్రభుత్వ అధికారులు బ్యాంకర్లను కలవడానికి వెళితే దొంగలను చూసినట్లు చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మనవాళ్లు ఎవరైనా ఢిల్లీకి వెళితే కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని తెలంగాణ ప్రతినిధులను చెప్పులు కూడా ఎత్తుకు వెళతారేమో అన్నట్లుగా చూస్తున్నారని పేర్కొన్నారు.

## భారత రక్షణ శాఖ వెబ్‌సైట్లపై
# పాకిస్థాన్ హ్యాకర్ల దాడి

- పహల్గామ్ దాడి తర్వాత.. సైబర్ దాడులకు పాల్పడుతున్న పాకిస్థాన్
- సున్నితమైన సమాచారం, లాగిన్ వివరాలు హ్యాకర్ల చేతికి చిక్కి ఉండవచ్చని ఆందోళన
- మరిన్ని సైబర్ దాడులు జరగకుండా భారత రక్షణ వ్యవస్థ అప్రమత్తం




10

## ప్రధాని కార్యాలయంలో జరుగుతున్న భేటీకి
# హాజరైన రాహుల్ గాంధీ

- సీబీఐ తదుపరి డైరెక్టర్ ఎంపికపై కీలక సమావేశం
- సమావేశంలో పాల్గొంటున్న ప్రధాని, సీజేఐ, లోక్‌సభ ప్రతిపక్ష నేత
- ప్రస్తుత సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీకాలం మే 25న ముగింపు
- డైరెక్టర్ పదవీకాలం రెండేళ్లు, ఐదేళ్ల వరకు పొడిగింపునకు అవకాశం



10

# ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

- పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ
- ఏప్రిల్ 22 పహల్గామ్ దాడి అనంతరం భద్రతా పరిస్థితి, సైనిక సన్నద్ధతపై చర్చ
- పశ్చిమ సరిహద్దుల్లో తాజా పరిస్థితిని ప్రధానికి వివరించిన రక్షణ కార్యదర్శి
- పాకిస్థాన్ నుంచి కొనసాగుతున్న కాల్పుల విరమణ ఉల్లంఘనలు

10

న్యూఢిల్లీ,మే5,(నిజం చెపుతాం) పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ నేడు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకుంటున్న ప్రతిస్పందన చర్యలు, సైనిక సన్నద్ధతపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తాజా భద్రతా పరిస్థితి, ముఖ్యంగా పశ్చిమ సరిహద్దుల్లో సైనిక పరమైన ఏర్పాట్ల గురించి రక్షణ కార్యదర్శి ప్రధానికి వివరించినట్లు సమాచారం.



## బీజేపీకి ఇన్నాళ్లకు
# జ్ఞానోదయం అయ్యింది

- కులగణనపై కేంద్రం నిర్ణయం రాహుల్ గాంధీ విజయమన్న షర్మిల
- సామాజిక న్యాయం కోసమే తమ డిమాండ్ అని స్పష్టీకరణ
- బీజేపీ మత గణనకే ప్రాధాన్యమిస్తుందని, కులగణనను వ్యతిరేకించిందని ఆరోపణ



10

మే5,(నిజం చెపుతాం) దేశవ్యాప్తంగా కీలకమైన కులగణన అంశంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చిందని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి, రాహుల్ గాంధీ పోరాటమే కారణమని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఆలస్యంగానైనా బీజేపీకి ఈ విషయంలో జ్ఞానోదయం కలిగిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ క్రెడిట్ మొత్తం రాహుల్ గాంధీకే దక్కుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయాన్ని స్థాపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తోందని షర్మిల గుర్తుచేశారు.

## మేధోపరంగా, నైతికంగా
# కాంగ్రెస్ దివాలా తీసింది

- తెలంగాణ రాష్ట్రం దివాలా తీయలేదని కటీఆర్ స్పష్టీకరణ
- 'చీప్ మినిస్టర్' అంటూ చురక
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్,మే5,(నిజం చెపుతాం) తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. తెలంగాణ దివాలా తీసిందన్న ఆరోపణలను ఆయన ఖండించారు. కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రిని తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై రేపు మధ్యాహ్నం 12 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చేస్తున్న ప్రచారాన్ని ఆయన తప్పుబట్టారు. "రాష్ట్రం దివాలా తీయలేదు. మిస్టర్ 'చీప్ మినిస్టర్'. నిజానికి మేధోపరంగా దివాలా తీసింది, నైతికంగా దిగజారింది మీరూ, మీ అవినీతి కాంగ్రెస్ పార్టీయే" అంటూ ఘాటుగా విమర్శించారు.

## ఎర్రకోటపై మొఘల్
# వారసురాలి దావా...

- ఎర్రకోటను తమకు అప్పగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్
- బేగం పిటిషన్‌ను కొట్టివేసిన చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం



న్యూఢిల్లీ,మే5,(నిజం చెపుతాం) ఎర్రకోటపై దాఖలైన దావాను సుప్రీంకోర్టు కొట్టివేసింది. మొఘల్ సామ్రాజ్యానికి చెందిన చివరి చక్రవర్తి బహదూర్ షా జాఫర్ వారసురాలిగా చెప్పుకుంటున్న సుల్తానా బేగం సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ వేసింది. ఢిల్లీలోని ఎర్రకోటను తమకు అప్పగించాలని ఆమె తన పిటిషన్‌లో పేర్కొంది. అయితే, చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం సుల్తానా బేగం దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం కొట్టివేసింది. ఆ దావా పూర్తిగా తప్పుదోవ పట్టించే రీతిలో ఉందని ధర్మాసనం పేర్కొంది.

మిగతా 10వ పేజిలో..

# ఓ జర్నలిస్ట్ సోదర! నీకు వందనం..!

నిజాన్ని నిర్భయంగా వ్రాసిఅవినీతి అక్రమార్కుల బండారం బయట పెట్టి...హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!
ప్రమాదం అని తెలిసినా భయపడకుండా సమాజాన్ని దోచుకునే క్యాపిటలిస్టుల బండారాన్ని బయట పెట్టి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!
అవని లో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యా లను, అకృత్యా లను, ఎండగట్టి, బయటపెట్టి జర్నలిజం విలువను ఉన్నత శిఖరానికి తీసుకొని వచ్చి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!
ఆకలి దప్పు లకు ఓర్చు కొని పగలనక రాత్రనక కష్టపడి పత్రికా వ్యవస్థను ఉన్నతస్థాయి లోకి తీసుకోని వచ్చి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర! నీకు వందనం..!
మానవాళి మనుగడ సాఫీగా సాగడం కోసం ప్రతి ఒక్కరిలో అంతర్గత ఆత్మ శక్తిని మేల్కొలుపుతూ హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర! నీకు వందనం..!



ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలతో
శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం

# లక్కారం నుండి చౌటుప్పల్ బస్టాండ్ వరకు గల సర్వీస్ రోడ్ పై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- చౌటుప్పల్ తహసిల్దార్ కు వినతి పత్రం
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి

చౌటుప్పల్,మే5(నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు రూరల్ శాఖ అధ్యక్షులు కదారి కల్పన ఐలయ్య యాదవ్,కైరంకొండ అశోక్ గార్ల ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సర్వీస్ రోడ్లు నేటికీ పూర్తి కాకపోవడం,ఆ నిర్మాణాలు జరగాల్సిన చోట సర్వీస్ రోడ్డుపై అనేక అక్రమ నిర్మాణాలు అయినటువంటి సమాధుల మీద కోట బురుజులను తొలగించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి సమక్షంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈద్గాకు కేటాయించిన 2ఎకరాల స్థలాన్ని నేషనల్ హైవే అథారిటీ వాళ్లు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్- విజయవాడ నేషనల్ హైవే 65కి ఇరువైపులా చౌటుప్పల్ పట్టణానికి గల సర్వీస్ రోడ్లు నేటికీ పూర్తి కాకపోవడంపై ముఖ్యంగా లక్కారం నుండి చౌటుప్పల్ బస్టాండ్ కు వచ్చే సర్వీస్ రోడ్డు దారిలో అడ్డంగా ఉన్న దర్గా వల్ల రాంగ్ రూటులో వస్తున్న వాహనదారులకు అనేక ప్రమాదాలు జరిగి చనిపోవడం జరిగిందన్నారు.ఈ అక్రమ నిర్మాణాలకు అధికారులు పర్మిషన్ ఇచ్చారా?ఇస్తే ఏ విధమైన పర్మిషన్ ఇచ్చారు.అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.ఒక వర్గం ఓటు బ్యాంకు కోసం చౌటుప్పల్ పట్టణానికి మంజూరైన ఫ్లైఓవర్ బ్రిడ్జి ర్యాంపు కొలతలు





మార్చినట్లు తెలుస్తుందని,కావున వెంటనే దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుల్డోజర్లతో ఈ అక్రమ కట్టడాలను తొలగిస్తామని హెచ్చరించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాకే చెందిన ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిత్యం ఈ రహదారిపై ప్రయాణిస్తుంటారని, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు తక్షణం స్పందించి లక్కారం నుండి చౌటుప్పల్ బస్టాండ్ వరకు గల సర్వీస్ రోడ్డుపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి సర్వీస్ రోడ్డును పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమనగోని శంకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,రిక్కల సుధాకర్ రెడ్డి,ఊడుగు యాదయ్య గౌడ్,మునగాల తిరుపతిరెడ్డి, బాతరాజు సత్యం,ఉడుగు వెంకటేష్ గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,దిండు భాస్కర్ గౌడ్,కట్ట కృష్ణ,బుడ్డ సురేష్,తడక సురేఖ,నూనె మాధవి,ఉడుగు విజయలక్ష్మి,రేవల్లి స్వప్న,పబ్బు వంశీ,ఐలయ్య యాదవ్,శాగ చంద్రశేఖర్ రెడ్డి,కదారి ఐలయ్య,వనం ధనంజయ,ముత్యాలు, పకీరు శ్రీనివాస్ రెడ్డి,పూర సృజన,పబ్బతి శేఖర్,పగిళ్ల లింగారెడ్డి,ఊదరి రంగయ్య, కంచర్ల వెంకట్ రెడ్డి, శ్రీధర్,పాలెం అశోక్,బడుగు ధనుంజయ,కానుగు కొండల్, ఉష్కాగుల నాగరాజు కానుగు శేఖర్,నల్ల శివప్రసాద్,చెన్నగొని శివప్రసాద్,వంగాల రాము,అమరేందర్ రెడ్డి నందగిరి వెంకటేష్,గట్టు మొగులయ్య,వరగంటి భాను ప్రకాష్,శ్రీశైలం, గౌతమ్,అంజిరెడ్డి శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని విప్లవ సాంస్కృతికోద్యమ సారథి కామ్రేడ్ అరుణోదయ రామారావు

ఆలేరు మే 5 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో కామ్రేడ్ రామారావు 6వ వర్ధంతి సభ ను నిర్వహించిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య,జిల్లా కార్యవర్గం ప్రజా సంస్కృతి,సాహిత్యం,ప్రజా కళలు ప్రజా జీవితంలో విడదీయరానివని వాటి వ్యాప్తి కోసం కామ్రేడ్ అరుణోదయ రామారావు తన జీవిత కాలాన్ని వెచ్చించాడని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.సోమవారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రైల్వే గేట్ ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో కామ్రేడ్ రామారావు 6వ వర్ధంతి సభ అరుణోదయ జిల్లా అధ్యక్షుడు శిఖిలం కుమారస్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సభకు ముందు కామ్రేడ్ రామారావు కు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,కామ్రేడ్ రామారావు డప్పుపై దరువేస్తూ తన ఆట పాటలతో,రాగాలు ఆలపిస్తున్నపుడు రాళ్ళను,రత్నాలను కరిగించేలా ప్రజలను ఆకర్షించే,చైతన్య పరిచే విధంగా కామ్రేడ్ రామారావు జీవితాంతం విప్లవ సాంస్కృతిక ఉద్యమ అభివృద్ధికి విశేశంగా కృషి చేశాడని కొనియాడారు.కామ్రేడ్ రామారావు వివిధ కళాప్రదర్శనలు,నృత్యాలు,వీధి నాటకాలను ప్రజల్లో ప్రదర్శిస్తూనే,ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని అసమానతలతో తీవ్రమైన అంతరాలను సృష్టిస్తున్న సమాజాన్ని సమూలంగా మార్చివేసి దాని స్థానంలో సమతా మమతల సమానత్వ సమాజమైన నూతన ప్రజాస్వామిక విప్లవం లక్ష్యం కోసం సాహసోపేతంగా పోరాడారని ఆ క్రమంలోనే అనారోగ్యంతో 2015 లో అమరులయ్యారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి కల్లెపు అడివయ్య,బేజాడి కుమార్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,అరుణోదయ జిల్లా కార్యదర్శి దార భాస్కర్,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు గడ్డం మంకయ్య,అరుణోదయ జిల్లా నాయకులు యెలగందుల సిద్దులు,ఆర్.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్ ను కలిసిన సుధీర్ కుమార్



ఆలేరు మే 5 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి జ్ఞాపికను అందజేశారు.తెలంగాణ ప్రాంతంలో కలలకు నిలయమైన ఆలేరు నియోజకవర్గ కళాకారులకు,గాయకులు,రచయితలకు ప్రభుత్వపరంగా తగిన అవకాశాలను కల్పించాలని ఆయన ఈ సందర్భంగా తనను విజ్ఞప్తి చేశారు.

# దండు మల్కాపురం రైతు వేదిక వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

చౌటుప్పల్,మే5 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం లోని దండు మల్కాపురం గ్రామంలోని రైతు వేదిక వద్ద సోమవారం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"కార్యక్రమాన్ని ప్రొఫెసర్.జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డా.బద్రు నాయక్ మరియు డా.అనిల్ కుమార్ గార్లు వ్యవసాయ%శీ%లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి,తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతుల మరియు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం,ఎరువులు, పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం, సాగునీటిని ఆదా చేసే మార్గాలను మరియు పంట మార్పిడి,చెట్లను పెంచుట వరి పత్తి మరియు కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి,మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారాన్ని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో పల్లె శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టాలని సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని





మరియు రైతులు వ్యవసాయ అధికారులను ఉపయోగించుకొని వారి సలహాలు సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని సూచించారు. తరువాత చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ పబ్బు వెంకటయ్య భూసార పరీక్షలు చేయించుకోని తదనుగుణ%శీ%గా విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ..రైతులు నేరుగా డీలర్ల దగ్గరకి వెళ్లకుండా రైతువేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని అదే విధంగా పచ్చి రొట్ట ఎరువులు వాడలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బాలకృష్ణ,ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు ఏఎంసి డైరెక్టర్లు ఎండి గౌస్ ఖాన్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ వెంకట్,వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు బీసీ నేత జూకంటి కి ఆహ్వాన పత్రిక అందజేత



రాజపేట,మే5 (నిజంచెపుతాం) నేడు రాజపేట మండల రేణికుంట గ్రామంలో నిర్వహించే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర హ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రావాలని ప్రముఖ అంబేద్కర్ వాదులు కరాటే బాలు, మన్నె కిష్టయ్య , )సురేష్ లు సోమవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ను కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటు పడుతూ రాజ్యాధికారానికి బాటలు వేసుకోవలసిన బాధ్యత నేటి బహుజన సమాజంపై ఉందన్నారు. రేణికుంటలో నిర్వహించబోయే విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి మండల పరిధిలోని ప్రజలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# చౌటుప్పల్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోషలిస్ట్ కమ్యూనిస్టు పితామహుడు"కార్ల్ మార్క్స్"జయంతి వేడుకలు

- కష్టాల కొలిమిలో కాలిన జీవితం
- శ్రామిక జనచైతన్యమే తన ధ్యేయం
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

చౌటుప్పల్,మే5 (నిజం చెపుతాం):సోషలిస్ట్ కమ్యూనిస్టు పితామహుడు కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా సోమవారం నాడు చౌటుప్పల మున్సిపాలిటీలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో. సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన మార్క్స్ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ. సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన సిద్ధాంత కర్త కార్ల్ మార్క్స్ అని అన్నారు.జర్మన్ శాస్త్రవేత్త,తత్వవేత్త, ఆర్థికవేత్త,సామాజికవేత్త, పాత్రికేయుడు,సోషలిస్టు విప్లవకారుడు కార్ల్ మార్క్స్ అని కొనియాడారు.సమాజం ఆర్థిక శాస్త్రం,మార్క్రిజం వారి ప్రధానంగా రాజకీయాల వంటి వాటిపై మార్క్స్ సిద్ధాంతాలను కలగలిపి మార్క్రిజంగా పిలుస్తున్నారు. మార్క్సిజం ప్రధానంగా మానవ సమాజలు వర్గ పోరాటాల ద్వారా అభివృద్ధి చెందాయని అన్నారు.మార్క్స్ కార్మిక వర్గ పెట్టుబడిదారీ వ్యవస్థలను కూలదోసి సామాజిక ఆర్థిక విముక్తి తీసుకువచ్చేందుకు సంఘటితంగా విప్లవ చర్య చేపట్టాలని వాదిస్తూ క్రియాశీలంగా దాని ఆచరణ కోసం పోరాడాలి అని అన్నారు.మార్క్సిస్టు మేధావి,కార్మిక వర్గ సిద్ధాంతకర్త కామ్రేడ్ కార్ల్ మార్క్స్ జయంతి నిర్వహించుకుంటున్న సందర్భంగా అతని ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బూర్గు కృష్ణారెడ్డి,గోశిక కరుణాకర్,రాగిరి కిష్టయ్య,నాయకులు బొజ్జ బాలయ్య,బత్తుల దాసు,ఉష్కాగుల శ్రీను, బొడ్డు రాజు,బోయ యాదయ్య,ఎండి. ఖయ్యూం,బావండ్లపల్లి స్వామి,కందగట్ల ఆనంద్,కలకుంట్ల శివ, సప్పిడి శ్రీనివాసరెడ్డి,బత్తుల రమేష,బత్తుల జయమ్మ,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో బిఎస్ఎఫ్ జవాన్ మృతి....

**- పేగడపల్లి సంఘటన మరువక ముందే.....మరో సంఘటన**
**- మూల మలుపులే ప్రధాన కారణం ...?**



కొత్తగూడ మండల రిపోర్టర్ మే 5(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాకొత్తగూడ మండలం పేగడపల్లి సమీపం లోని మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పి బి ఎస్ ఎఫ్ జవాను మద్దెల ప్రకాష్ హనుమకొండ మెడి కవర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందాడు.మృతునిది గంగారం మండలం అందుగుల చెందినవాడిగా గుర్తింపు. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ లో విధులు నిర్వహిస్తున్న అతనుగత ఐదు రోజుల క్రితం సెలవుల పై వచ్చిన ప్రకాష్ గోవిందపురం లో విందుకు హాజరై వెళు తుండగా ఈ ఘటన సంభవించింది.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**- రెవెన్యూ గ్రామసభల ద్వారా ఆర్జీలను స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు**
**- భూ భారతి చట్టం అమలులో దంతాలపల్లి మండలాన్ని జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక**
**- రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించవచ్చు.. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 5,( నిజం న్యూస్).భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.సోమవారం దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం, ఆగాపేట, రాజవరం, మేఘతండా, దుబ్బతండా రెవెన్యూ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా 28 జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి దంతాలపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొనాలని, దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫీజు ఉంటుందని,ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలనితెలిపారు.ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యార్థ వేసవి నేపథ్యంలో త్రాగునీరు, కుర్చీలు తదితర తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, దంతలపల్లి తహసీల్దార్ యు.సునీల్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి





**- ప్రజావాణి ఫిర్యాదులు- 45.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) మే5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 14, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తన సహకారం జర్నలిస్టులకు ఎప్పుడూ ఉంటుంది

**- డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన శుభాకాంక్షలు.**
**- అలాగే వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్.**
**- కురివి వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 5,( నిజం న్యూస్).కురవి ఆలయంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్-డాక్టర్ ప్రమీల వివాహ దినోత్సవ%శీ% ఎమ్మెల్యే రామచంద్రనాయక్ జన్మదిన సందర్భంగా దంపతులు కలిసి పూజలు నిర్వహించారు.ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు, దంపతులిద్దరికీ వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, మండలఅధ్యక్షులు గుంటి సురేష్, సంఘబాద్యులు ఆంగోజు పూర్ణచందర్, భరతపురపు వీరన్న, దూదికట్ల రవీంద్రాచారి, నాగేశ్వరరావు, రేపాల వెంకట్ తదితరులు.తన సహకారం జర్నలిస్ట్ లకు ఎప్పుడూ ఉంటుందని, నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్ట్ లు కూడా తమ సంపూర్ణ సహకారాన్ని ఓ..సోదరుడిగా బావించి తనకు అందించాలని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఈ సందర్భంగా కోరారు.

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**- జనగణన ,కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం**
**- జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం ...**
**- బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 5(నిజం న్యూస)ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి వరంగల్ రోడ్ సర్కిల్ లో గల అమరవీరుల స్థూపం దగ్గర నర్సంపేట పట్టణ బీజేపీ నాయకులతో కలిసి పాలభిషేకం చేసిన బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ....... మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు, జనగణన మరియు కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1972 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు, ఈ వివరాలు సేకరించడం ద్వారావెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం మరియు ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు, కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు, మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, దుగ్యాల సమ్మయ్య, ఠాకూర్ శివాంజన్ సింగ్, నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్, తాళ్లపల్లి రాము, బూసాని సుదర్శన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, కార్యదర్శి చిలువేరు అన్వేష్, నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రారంభమైన ఉచిత వేసవి శిక్షణ శిబిరం





**- పిల్లల్లో మానసిక,శారీరక వికాసం పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులు దోహదం చేస్తాయి. ఎం ఈ ఓ సరళ**
**- క్రీడా, సాంస్కృతిక , విద్యాపర అంశాల్లో విద్యార్థులకు శిక్షణ:హెచ్ఎం జయ**

లినర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మే 5 ( నిజం న్యూస్ )మొన్నటివరకు పుస్తకాలతో కుస్తీపట్టిన విద్యార్థులు ఇప్పుడు సెలవుల్లో ఆట,పాటలతో సరదాగా గడుపుటకు ఉచిత వేసవి శిబిరాలు ఎంతగానో దోహదం చేస్తాయని చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి బైరి సరళ తెలిపారు. ఈరోజు చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ సరళ మాట్లాడుతూ పిల్లల్లో మానసికోల్లాసం, ఆటల్లో నైపుణ్యం కోసం ఈ రోజు నుంచి మొదలై 15 రోజులపాటు కొనసాగే ఉచిత వేసవి శిక్షణ శిబిరాలకు విద్యార్థులు ఉత్సాహంగా వచ్చి, హుషారుగా తర్ఫీదు పొందాలని కోరారు.వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా, సాంస్కృతిక శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, శిబిరాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, నలుగురు వాలంటీర్లను నియమించామని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు.ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆటలు, నృత్యం,చిత్రలేఖనం, క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్ ,సైన్స్ ఎక్స్పరిమెంట్ మున్నగు అంశాలపై ఉచిత వేసవి శిబిరం 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహిస్తామని, విద్యార్థులందరికీ పౌష్టికాహారమైన స్నాక్స్ అందజేస్తామని హెచ్ఎం జయ తెలిపారు. కళాజాత బృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషా మియా, పరికి మధుకర్, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు సునీత, శశిధర్, మొగిలి, సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయిస్తున్న గ్యాస్ సిలిండర్ గోదాములపై చర్యలు తీసుకోవాలి

**- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు : పొన్నం బిక్షపతి గౌడ్**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 5: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల్లో సప్లై అవుతున్నటువంటి హెచ్ పి గ్యాస్, భారత్ గ్యాస్, ఇండియన్ గ్యాస్ సిలిండర్లను ఆన్లైన్లో బుక్ చేసుకున్నప్పటికీ అధిక ధరలకు విక్రయిస్తూ బ్లాక్ మార్కెట్ గా 100 నుంచి 200 రూపాయలను అదనంగా సామాన్య జనాల నుంచి దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారని, ఇట్టి లావాదేవీలకు సంబంధించిన విషయాన్ని ఇంతకుముందు సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఆహార వ్యాపార సముదాయలలో అధిక రేట్లకు విక్రయిస్తూ వాటిలో గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గోడౌన్ నిర్వాహకుల ఆర్థిక ఆగడాల అరికట్టాలని చూసి చూడనట్టు వివరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినియోగదారులను ప్రజా హక్కుల సంఘాలతో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా బీఎస్పీ ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు కొయ్యడ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో సింగర్ మానుకోట ప్రసాద్

వేములవాడ, మే 5, (నిజం చెపుతాం)వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం సింగర్ మానుకోట ప్రసాద్ దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.సింగర్ మానుకోట ప్రసాద్ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని,తెలంగాణలో ఏ ప్రాంతంలో ఏ ఇంట్లో పనులు మొదలు పెట్టాలన్న వేములవాడ రాజన్నను దర్శించుకొని మొదలు పెట్టడం అనవాయితీగా వస్తుందని చెప్పారు.చాలా సార్లు స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. త్వరలోనే వేములవాడ రాజన్న గుడిపై,రాజన్నపై కొత్త సాంగ్ తో మీ ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ టెంపుల్ చానెల్ ఎస్ ఆర్ ఆర్ ఎస్ డి యూట్యూబ్ చానెల్ ను లైక్,షేర్,సబ్స్క్రైబ్ చేయడం ద్వారా ఆలయంలో జరిగే పూజలు,వార్తల వివరాలను,సమాచారం మీరు త్వరగా చూడవచ్చని అన్నారు.

# నిరుపేదలను వదిలేసి ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇందిరమ్మ ఇల్లు

**- ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక గ్రామసభల ద్వారానే చేయాలి**
**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేర%శీ% నర్సయ**



ఇల్లంతకుంట మే 5(నిజం చెపుతాం )రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ముందు ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిరుపేదలైన అర్హులకు మాత్రమే అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు మండలంలోని కొన్ని గ్రామాల్లో పూర్తి స్థాయిలో విచారణ చేయకుండా నిరుపేదలను వదిలేసి ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని ఇల్లు పూర్తిగా లేని నిరుపేదలకు కనీసం అర్హత జాబితాలో పేర్లు కూడా రావడం లేదని అన్నారు కనీసం గుంట భూమి కూడా లేని పేదలను అర్హత జాబితాలో పేర్లు లేవు కానీ ఎకరాల వ్యవసాయ భూములు ఉన్న వారి పేర్లు మాత్రం అర్హత జాబితాలో ఉ న్నాయన్నారు ఆన్లైన్ ద్వారా మాత్రమే ఎంపిక చేశామని చెప్తున్నా పాలకులు మరి నిరుపేదలకు ఆన్లైన్ లో ఎందుకు ఇల్లు రావడం లేదని ఆన్లైన్ లో పేదలకు స్థానం లేదా అని ఆయన ప్రశ్నించారు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం వల్ల రాజకీయ రంగు పులుము కుటుందని కావున గ్రామ సభల ద్వారా మాత్రమే నిజమైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# పాకిస్తాన్ దేశస్థులను బహిష్కరించాలని ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



వేములవాడ, మే 5, (నిజం చెపుతాం)పహాల్గంలోని టెర్రరిస్టులు అమాయక హిందువులను కాల్చి చంపడంలో పాకిస్తాన్ హస్తం ఉందని, భారత దేశంలో ఉన్న పాకిస్థానీయులందరినీ వెంటనే బహిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నేడు భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ ఆదేశించిన విధంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఇప్పటికే దేశద్రోహులను గుర్తించి వారిని దేశం విడిచిపోయేలా చర్యలు తీసుకున్నారన్నారు. మన తెలంగాణా రాష్ట్రంలో కూడా వివిధ పట్టణాల లో గ్రామాలలో నివసిస్తున్న దేశద్రోహులను గుర్తించి వెంటనే వారిని మన దేశం నుంచి తరిమివేసేలా చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, కట్కం శ్రీనివాస్, నేరెళ్ల సాయి, తడక రాజు, బుర్ర మనీష్, నామాల శేఖర్, రేగుల శ్రీకాంత్, మామిళ్ల లక్ష్మీరాజు, సగ్గు రాహుల్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను వెంటనే పరిష్కరించాలి

**- (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 5,( నిజం న్యూస్).సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ )కె. వీరబ్రహ్మాచారీ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్బంగా మహబూబాబాద్ జిల్లా స్కావెంజర్ల సంఘం వారు గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాటశాలల్లో మూత్రశాలలు, పరిశుభ్రత, చెట్ల పెంపకం లాంటి పనులు చేయుటకు ఇందిరమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక చేయటం జరిగిందని గత అక్టోబర్ నుండి ఇప్పటి వరకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే వేతనాలు అందించాలని కోరారు.గార్ల మండలం చిన్నబంజర గ్రామానికి చెందిన తేజావత్ సక్రు నా జాబ్ కార్డు ద్వారా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పనికు ఆహార పథకం ద్వారా నాకు ఉపాధి హామీ పనులను కల్పించాలని కోరారు. పెద్దవంగర గ్రామానికి చెందిన ప్రజలు మండలంలో ఏర్పాటు చేసిన ఒకే ఒక్క మీ సేవ కేంద్రం ద్వారా ధరఖాస్తు చేసుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలో ఎక్కువ జనాభా ఉండడం వలన ప్రతి సారీ తొర్రూరు మండలానికి వెళ్ళడం జరుగుతుందని, దయచేసి అదనపు మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు తమకు దళిత బంధు సాంక్షన్ అవటం వలన పౌల్ట్రీ ఫారం నిర్మాణాలు పూర్తి చేశామని, దళిత బంధు పథకం ద్వారా మిగిలిన డబ్బులు సాంక్షన్ చేయుటకు పలుమార్లు కార్పోరేషన్ వారికి విన్నవించుకున్నామని దయచేసి దళిత బందు ద్వారా మిగతా డబ్బులను త్వరగా సాంక్షన్ చేయగలరని కోరారు.ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించిరెవెన్యు(31),హౌసింగ్(8),పంచాయతీ (5) ఇతర శాఖలు(30) సంబంధిత అధికారులకు పరిష్కారం కొరకు తగు ఆదేశాలు చేశారు.ఈ ప్రజావాణీ లో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి , డి.ఆర్.డి.ఎ మధుసూధనరాజు, సి.పి.ఓ సుబ్బారావు, డి సి ఓ వెంకటేశ్వర్లు, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం,బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, డి.పి.ఓ హరిప్రసాద్, డి.డబ్లు.ఒ ధనమ్మ, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత,ఎల్.డి.ఎం ఆర్.సత్యనారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ ఘనంగా పదవి విరమణ






వేలేరు మే 5(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన గొర్రె శంకరయ్య వెంకటయ్య ప్రథమ పుత్రుడు గొర్రె నరేష్ సొంత ఊరు ఎర్రబెల్లి గ్రామంలో పదవి విరమణ ఘనంగాజరుపుకున్నాడు.చిన్నప్పటినుంచి ఆటల పోటీలలో ముందుండేవాడు చదువుల్లో చురుకుగా ఉండేవాడు. తన బాల్యం విద్యాభ్యాసం ములకనూరు హాస్టల్లో హుస్నాబాద్ హాస్టల్లో కొనసాగించాడు, చిన్నప్పటినుంచి దేశం కోసం సేవ చేయాలని తపనతో ఆసక్తి ఉండి ఆర్మీ ఉద్యోగాన్ని సంపాదించాడు, 22 సంవత్సరాలు దేశం కోసం ఆర్మీ జవాన్ గా సేవలు అందించి ఈరోజు సొంత ఊర్లో ఘనంగా పదవి విరమణ తీసుకున్నాడు, తన సొంతూరులో బంధుమిత్రులతో బాల స్నేహాల మధ్య ఊరి ప్రజల మధ్య ఘనంగా పదవి విరమణ పొందినాడు. 2001 అతని టెన్త్ క్లాస్ బ్యాచ్ ఆర్మీ జవాను అయినా గొర్రె నరేష్ ని ఘనంగా పూల దండలు వేసి, శాలువలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అజయ్, సంపత్,అశోక్, సంపత్, శ్రీనివాస్,రాజు, కృష్ణంరాజు,విజయ్ శ్రీధర్, రామన్న,కృష్ణమూర్తి, మహిపాల్, శ్రీనివాస్, వెంకన్న, గ్రామ మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్,గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని పొనుగూటి హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ

**- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్, బి, రవి రాథోడ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే.5, (నిజం న్యూస్)సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పొనుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అందించు సేవలకు సంభంధించిన రుసుముల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలనుఅమర్చుకోవాలని బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోవాలని పేరుకొన్నారు, స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ -ఎఫ్ ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-ఎఫ్ లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.ఈ తనికీ లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సి సి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దాహం దాహం అంటున్న పినిరెడ్డి గూడెం బీసీ కాలనీ ప్రజలు



గార్ల, మే 5, నిజం న్యూస్: - గార్ల మండలం పిన్ని రెడ్డిగూడెం గ్రామపంచాయతీలో గడిచిన కొద్ది రోజుల నుంచి గ్రామపంచాయతీ వాటర్ సరిగా బీసీ కాలనీ వాస్తవ్యులు దాహం దాహం అంటూ వేసవి కాలంలో నాన్న తిప్పల పడవలసి వస్తున్నది. ఈ విషయం చాలాసార్లు సంబంధిత అధికారుల దృష్టికి సర్పంచ్ ల దృష్టికి గ్రామపంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాము. వారు వచ్చి నామమాత్రపు చర్యలు తీసుకొని అప్పుడు మాత్రమే వాటర్ వచ్చి తర్వాత నుంచి మళ్లీ అదే విధంగా మంచినీటి వాటర్ నానా ఇబ్బందులు పడుచున్నాము, కావున అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది తక్షణమే శాశ్వతమైన పరిష్కారం తీసుకొని మాకు బోరు లేదా బావి వాటర్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారని, లేనియెడల కలెక్టర్ సంబంధిత అధికారుల ప్రజాప్రతిని దృష్టికి తీసుకెళ్తూ ఆందోళన కార్యక్రమాలు దశలవారీగా చేస్తామని బీసీ కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వడదెబ్బతో దళిత వ్యవసాయ కూలీ మహిళ మృతి



గార్ల, మే 25, నిజం న్యూస్:- గార్ల మండలంలోని అంబేద్కర్ బజార్ లో, దళిత వ్యవసాయ కూలీ, అక్కి పార్వతి (51) మహిళా ఉపాధి హామీ రోజు వారి కూలి పనులకు వెళ్తూ, ఎండ తీవ్రత వలన వడ దెబ్బ తగలటంతో, మృతి చెందినట్టు, స్థానికులు తెలియపరచడంతో, ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తో పాటుగా స్థానిక తహసిల్దార్ శారద, గార్ల ఎస్ఐ రియాజ్ పాషా, మహిళా ఎస్సై మహబూబి, గార్ల ఆర్ ఐ, సునీత, కాంగ్రెస్ నాయకులు, భూఖ్య నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, ఎస్సీ కాలనీ పెద్దలు, తదితర సంబంధిత అధికారులు సిబ్బంది, హుటాహుటిన వెళ్లి బృందం మృత దేహాన్ని సందర్శించారు. ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, సదరు మహిళ మృతదేహాన్ని పరిశీలించి , మృతికి గల కారణాలు , వివరాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం కొరకు జిల్లా ఆసుపత్రికి తరలించారు.వేసవి కాలంలో ఎండలు ఎక్కువ ఉండటంతో బయట కూలీలకు వెళ్ళే వారు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారి, సంబంధిత మండల అధికారులు, సూచించారు.

# మతిలేని మాటలు మాట్లాడు తున్న కమ్యూనిస్టు నాయకులు

**- బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా**



మచిలీపట్నం,మే 5,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో పహాల్గాం ఉగ్రదాడి అనంతరం కమ్యూనిస్టు నాయకులు కొందరు మతిలేని మాటలు మాట్లాడు తున్నారని బారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ విమర్శించారు.యుద్ధం వద్దే వద్దు అంటూ సి.పి. ఐ.నాయకుడు కే.నారాయణ సుద్దులు చెప్పటం విస్మయం కలిగిస్తోందని అన్నారు.కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి దేశం యావత్తు కూడా మండిపోయిందని,ఈ సారి పాకిస్థాన్ ను వదిలి పెట్టకూడదని డిమాండ్ చేస్తున్నారని గుర్తు చేశారు.ఆఖరుకు జమ్మూ, కాశ్మీర్ ముఖ్యంత్రి అబ్దుల్లా సైతం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ కు గట్టి బుద్ది చెప్పాలని ప్రధాని నరేంద్ర మోడీని కోరారని అన్నారు.ఆఖరుకు మజ్లీస్ పార్టీ నాయకులు సైతం పాకిస్తాన్ ను ఈ సారి వదిలి పెట్టకూడదని కొరటం హృషించ తగ్గ విషయం అని చెప్పారు.వారంతా యుద్ధం వస్తె దేశం కోసం మీవెంటే వుంటామని కేంద్రానికి పూర్తి మద్దతు ఇస్తుంటే,కమ్యూనిస్టు నాయకులు దేశ విరుద్ధమైన మాటలు మాట్లాడు తున్నారా నీ మండిపడ్డారు.పాకిస్థాన్ పై యుద్ధం చేయకుండా ఉగ్రవాదాన్ని అణిచివేయాలని సుద్దులు చెప్పటం సిగ్గు చేటని అన్నారు.కొన్ని దశాబ్దాల పాటు దేశంలో ఎన్ని ఉగ్రదాడులు జరిగాయో కమ్యూనిస్టు నాయకులకు గుర్తుకు రావటం లేదా అని ద్వజమెత్తారు.పైగా భారత దేశం లౌకిక దేశమన్న విషయాన్ని విస్మరించ కూడదని శ్రీరంగ నీతులు చెప్పటం వింతగా వుందనీ చెప్పారు.పాకిస్థాన్ తో యుద్ధానికి,లౌకిక వాదానికి సంబందం ఏమిటో కమ్యూనిస్టు నాయకులు తెలపాలని కోరారు.పాకిస్థాన్ విషయంలో ఇంక ఏమాత్రం దయ , కరుణ చూపించాల్సిన అవసరం లేదని దేశంలోని ముస్లిం నాయకులే ఘోషిస్తుంటే, కమ్యూనిస్టు నాయకుల మాటలు మహా రోత పుట్టిస్తున్నాయని మండి పడ్డారు.ప్రజలు తిరస్కరిస్తున్నారు,అయినా కూడా కమ్యూనిస్టు నాయకులు కొందరు దేశ ప్రజలకు ఏ మాత్రం నచ్చని మాటలు మాట్లాడు తున్నార నీ,ప్రజలు ఏమనుకుంటారో అన్న ఇంకిత జ్ఞానం లేకుండా పోయిందని విమర్శించారు.దేశం లో ఉంటూ దేశ హితం కోసం పాటు పడాలని,అంతే కానీ తామేదో గొప్ప మేధావులం అనుకుంటూ పనికి మాలిన మాటలు మాట్లాడి నవ్వుల పాలు కావద్దని హితవు పలికారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుక లో పాల్గొన్న సాయిబాబా



శేరిలింగంపల్లి, మే 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- సోమవారం రోజున జిల్లెల గూడ జే.వై.ఆర్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మహేశ్వరం శాసనసభ్యులు శ్రీమతి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకకు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా గారు. కార్యక్రమంలో భాగంగా సబితా ఇంద్రా రెడ్డి ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారుకుపల్లి నరేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**- ప్రజల కు నిరంతరం అందుబాటులో ఉండాలి - రవికుమార్ యాదవ్.**



శేరిలింగంపల్లి, మే 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ): – ఒక లక్ష్యం, ఒక కల సాకారం కావడానికి పునాది వేసుకోవడానికి, ఇక్కడ కూర్చుని ప్రజల సమస్యల గురించి చర్చించి ,భవిష్యత్తు ప్రణాళికలు రచించి చర్చించి ప్రజల కష్టాలు తీర్చే కేంద్రంగా పార్టీ ఆఫీస్ ఉ ండాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్ పేట్ గ్రామం లో గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని రవి కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నూతన కార్యాలయం ప్రజలకు,నాయకులకు మధ్య వారధిలా నిలవాలనీ, ఇది నిరంతరం ప్రజల గొంతు వినిపించే కేంద్రంగా, వారి ఆకాంక్షలను ప్రతిబింబించే వేదికగా ఉండాలన్నారు. ఇక్కడ ప్రతి ఒక్కరి మాట వినాలి, సమస్యను అర్థం చేసుకొని సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపాలని రవికుమార్ యాదవ్ కోరారు. ఈ సందర్భంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ,పార్టీ పరమైన విషయాలు చర్చించడానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉ పయోగపడుతుందని విజయవంతంగా పనిచేసి,రాబోయే రోజుల్లో మరింత మంచి సేవలు అందించాలని నిర్వాహకులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చా నాయకులు నాగులు గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్ రావు, శ్రీనివాస్, పట్టాభిరామ్, మల్లేష్, రాము, శివరాజ్, శివారెడ్డి, కుమారస్వామి, నరసింహ రాజు, విజయేందర్,సురేష్, సోను తదితరులు పాల్గొన్నారు.

# డా. కొప్పుల విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్బంగా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ






– శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్న్యూ హాఫీజ్ పేట్ మే 5 ( నిజం చెపుతాం న్యూస్– ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డా. నోముల సంపత్ గౌడ్ కరీంనగర్ : సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ మరియు ప్రముఖ న్యాయవాది, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్, బెస్ట్ ఇంటర్నేషనల్ సోషియల్ అవార్డు గ్రహిత, జీవిత సాఫల్య పురస్కార అవార్డు గ్రహీత, గ్లోబర్ అంబాసిడర్ అవార్డు గ్రహీత, సంఘ సేవకుడు, మనసున్న మహారాజు, అందరినీ ఆప్యాయంగా పలకరించే సహృదయం గల వ్యక్తి డా. కొప్పుల విజయ్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ లోని భవిత వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి వారి మధ్యలో కేక్ కట్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డా. సంపత్ గౌడ్ మాట్లాడుతూ తాము జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్నమన్నారు. ప్రతి సంవత్సరం తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి పుట్టినరోజు వేడుకలను అనాథలు, వృద్ధుల మధ్యలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాము చేస్తున్న సామాజిక సేవా, న్యాయ కార్యక్రమాలను జాతీయ చైర్మన్ కూడా అభినందించరాని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ పి. రాజేశ్వరి తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# పి.ఎల్.మాధురికి కెమిస్ట్రీలో పీహెచ్డీ...



శేరిలింగంపల్లి, మే 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని పి.ఎల్.మాధురి డాక్టరేట్ కు అర్హత సాధించారు. గోధుమ గడ్డి ఆకులను సహజ క్షయకరణ, క్యాపింగ్ ఏజెంట్ గా ఉపయోగించి మెటల్ ఆక్సైడ్ నానోకంపోజిట్లను సంశ్లేషణ ద్వారా నీటి కాలుష్య నివారణకు పర్యావరణ అనుకూల విధానాన్ని అన్వేషించడంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఫణి రాజా సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మాధురి చేసిన అత్యుత్తమ పరిశోధన స్థిరమైన శాస్త్రం, పర్యావరణ కాలుష్య నివారణకు గణనీయమైన సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ పర్యావరణ అనుకూల పద్ధతి ఫోటోకాటలిటిక్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో జింక్ ఆక్సైడ్–కార్బన్, కాపర్ ఆక్సైడ్, మాగ్నెటైట్–కార్బన్, నికెల్ ఆక్సైడ్ వంటి నానోకంపోజిట్లను ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. నీటి శుద్ధి కోసం తక్కువ వ్యయంతో కూడిన, సమర్థవంతమైన నానోమెటీరియల్స్ అభివృద్ధి చేయడానికి సేంద్రీయ వ్యవసాయ వ్యర్థాలను ఎలా సమర్థంగా ఉ పయోగించవచ్చో ఈ అధ్యయనం వెల్లడిస్తుందన్నారు. డాక్టర్ మాధురి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరివర్తనాత్మక విద్యా ప్రయత్నాల ద్వారా పరిశోధన నైపుణ్యం, ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో గీతం ముందుకు సాగుతోందని తెలియజేశారు.

# సంఘాల అభివృద్ధి లో వీవోఏ కీలకం





**- వీవోఏ రివ్యూ సమావేశం లో ఏపీడి గోవింద్ రావ్**

తలమడుగు మే 05( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండల కేంద్రం లోని వసుంధర మండల సమాఖ్య భవనం లో సోమవారం మండల వీవోఏ ల రివ్యూ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సెర్ప్ ఏపీడి గోవింద్ రావ్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వీవోఏ లను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న సంఘాల గ్రామ సంఘాల అభివృద్ధి లో వీవోఏ పాత్ర చాలా కీలకం సంఘాలు అభివృద్ధి చెందే రీతిలో వీవోఏలు తమ పనితనం చూపాలని తెలిపారు.మంచి సంఘ సభ్యులకు ఎటువంటి ఋణం కావాలన్న ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామనీ సంఘ సభ్యుల ఉన్నతి కొరకు ప్రవేశ పెట్టిన వివిధ పథకాల గురించి చర్చించి గ్రామ స్థాయిలో గల సంఘాలలో జరుగుతున్న పనితీరు ను వీవోఏ లను అడిగి తెలుసుకున్నారు రుణాలను ఇవ్వడం తిరిగి చెల్లించే విషయం లో ఎటువంటి తేడాలు రాకుండా మహిళలను ఆర్థిక క్రమ శిక్షణ వైపు పయనించేలా అందరు కలసి పనిచెయ్యాలని అన్ని గ్రామ సంఘాలు చిన్న సంఘాల పనితీరు మరింత మెరుగు పరుచుకోవాలని సూచించారు. మొదటి సారి విచ్చేసిన ఏపీడి ను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల డీపీఎం నరేందర్ శోభ శోభరాణి ఏపీఎం శేకర్ సీసీలు ఆనంద్ రెడ్డి రమేష్ భీమ్రావ్ ఆశమ్మ బాపూరావ్ స్వామి గ్రామ సంఘాల వీవోఏ లు తదితరులు పాల్గొన్నారు

# ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో కార్పోరేటర్ గంగాధర్ రెడ్డి, బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – గచ్చిబౌ లి డివిజన్ నియర్ గుల్ మోర్ పార్క్ కాలనీ డొమినోస్ బిల్డింగ్ 3 అంతస్తు ఐ కాన్స్ జిమ్ ప్రోప్రైటర్ కె. సాయికిరణ్ యాదవ్ ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గుల్ మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం, మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి ప్రతి ఒక్కరు ప్రతిరోజు వ్యాయామం చేయాలి అని అన్నారు కార్యక్రమంలో బంజారా మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, నేతాజీ నగర్ కాలనీ కే నరసింహ యాదవ్, కే విట్టల్ యాదవ్, కే యాదయ్య యాదవ్, కే రాము యాదవ్, ఉపాధ్యక్షుడు రాయుడు, బెస్త అంజయ్య, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రోప్రైటర్ సాయికిరణ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు మునుముందు ఇంకా వ్యాపార రంగంలో ముందుకు రావాలని అభివృద్ధి సాధించాలని ఆశీర్వదించారు ఐ కాన్స్ జిమ్ ప్రోప్రైటర్ కే.సాయి కిరణ్ యాదవ్ సంప్రదించవలసిన సెల్ ఫోన్ నెంబర్ 8096922264,8686480906,9573416183.

# సిపిఐ నాయకులు ముళ్ళ జానయ్యకు మాతృవియోగం

**- నివాళులర్పించిన సిపిఐ నేత ధనుంజయ నాయుడు**



పాలకవీడు, మే 5 (నిజం చెపుతాం ) పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు ముళ్ళ జానయ్య మాతృమూర్తి ముళ్ళ సంతోషమ్మ వయోభారంతో గుండెబోయిన గూడెం గ్రామంలో మృతి చెందారు ఆమె పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు మాట్లాడుతూ..... కడుపు పేదరికంలో పుట్టినా... తన కుమారులను ప్రయోజకులు చేయడంలో సంతోషమ్మ కృత కృత్యురాలయిందని, సమాజం కోసం ఉపయోగపడే ముళ్ళ జానయ్య లాంటి కమ్యూనిస్టు నాయకుడికి జన్మనిచ్చిందని, ఆయన కొనియాడారు. నివాళులర్పించిన వారిలో పాలక వీడు నేరేడుచర్ల మఠంపల్లిమండలాల సిపిఐ కార్యదర్శులు ముళ్ళ జానయ్య కత్తి శ్రీనివాసరెడ్డి అమరారపు పున్నయ్య సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నాయకుడు పరికే భరత్ పాల్గొన్నారు

# ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి.శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ లింగంపల్లి– బిహెచ్ఇఎల్ ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి వద్ద 172. 5 కోట్ల రూపాయలతో 1.65 కిలోమీటర్ల ఫ్లై ఓవర్ ను ముఖ్య అతిథులుగా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరి, కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఆరోగ్య మరియు వైద్య కాబినెట్ మంత్రి దామోదర రాజ నరసింహ, చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ %డ% బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవాదాయ %డ% అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎంఎల్సీ అంజి రెడ్డి, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెఖపూడి గాంధీ, పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ తదితర డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు రవీందర్ రావు, కొండల్ రెడ్డి, యాదా గౌడ్, కే రాంచందర్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, రాజ్ కుమార్, మహేష్, మల్లేష్, పవన్, నటరాజ్, తదితర డివిజన్ల నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్**




గరిడేపల్లి మే 5 (నిజం చెపుతాం) భూభారతి రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధికారులకు సూచించారు. సోమవారం రోజు భూభారతి చట్టం అమలు కోసం సూర్యాపేట జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గరిడేపల్లి మండలం లోని రాయినిగూడెం, తాళ్ల మల్కాపురం రెవిన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి మండలంను ఎంచుకోవడం జరిగిందని, గరిడేపల్లి లో ఏప్రిల్ 17 న భూభారతి చట్టం అమలు, భూ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించామని, భూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు పెట్టుకోవాలని, ఆర్డిఓ ఆధ్వర్యంలో వాటిని పరిష్కరించడము జరుగుతుందన్నారు. ధరణి చట్టం ఉ న్నప్పుడు ఏదైనా సమస్య పరిష్కారం కావాలంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ భూభారతి చట్టంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో అంతకుమించి కలెక్టర్ ద్వారా సమస్యకు పరిష్కారం జరుగుతుందన్నారు. కొన్ని సమస్యలైతే తహసిల్దార్ ఆధ్వర్యంలో కూడా జరుగుతాయని తెలిపారు.సాదా బైనామాలు ఆర్డీవో ఆధ్వర్యంలో పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతులు అడిగిన పలు సందేశాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ ఎన్ రాజేందర్ రెడ్డి, తహసిల్దార్ బండ కవితా రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, తబ్రేజ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, రాంబాబు అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి, వనిత,క్లబ్ ఆధ్వర్యంలో పరిశుభ్రత దినోత్సవం

**- మహిళా కార్మికులకు సన్మానం.**



నేరేడుచర్ల మే, 5 నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల వాసవి, వనితా క్లబ్ల ఆధ్వర్యంలో సోమవారం చేతి పని శుభ్రత, దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి వృత్తిపని కార్మికులు, ఎన్నేలమ్మ, నాగమ్మ, యాదమ్మ, మంగమ్మ, సైదమ్మలను సన్మానించి పండ్లు అందజేచేశారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త మిర్యాల ప్రసాద్, శోభల పెళ్లిరోజు సందర్భంగా స్థానిక చిలివేంద్ర దగ్గర మంచినీటితో పాటు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వావసి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనర్సింహారావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, రేపాల ఊర్మిళ, నటరాజ్, గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, రాము, మధు, వాసు, వెంకన్న, అనీల్ తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వజూనియర్ కాలేజీలో చేరాలి

**- కళాశాల ప్రిన్సిపల్ పి.వెంకటరమణ.**

నేరేడుచర్ల మే 5 /నిజం చెపుతాం న్యూస్ :నేరేడుచర్ల ప్రభుత్వ కాళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. వెంకటరమణ అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు తెలిసేవిధంగా ముద్రించిన కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించి నేరేడుచర్ల, గరిడేపల్లిమండలాల్లో ఇంటింటా ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చేరాలని కోరారు. ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 82శాతంతో జిల్లాలోనే రెండో స్థానంలో నిలించందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రైవేటు మోజులో పడకుండా ప్రభుత్వ కళాశాలలో చేరి



నాణ్యమైన విద్యను పొందాలనికోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, శ్రీనివాసులు, వెంకన్న, ప్రణతి, నరసింహచారి, సునీత, గణేష్, నరేందర్, అపర్ణ, వీరేష్ తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోవేసవి శిభిరాన్ని ప్రారంభించిన మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి

నేరేడుచర్ల మే 5 నిజం చెపుతాం న్యూస్ :నేరేడుచర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిభిరాన్ని విద్యార్థులకు వినియోగించుకోవాలని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి కోరారు. ప్రభుత్వ ఆదేశానుసారం సోమవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు వేసవి శిభిరాలు చక్కగా త ో డ ్ ప్ర డ ్ ం త ా య ్ ం ని , ప్రతివిద్యార్థివేసవిసెలవులనుసద్వినియోగంచేసుకోలన్నారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు పాఠశాలో నిర్వహించే వేసవి శిభిరానికి హాజరుకావాలని కోరారు. క్రీడలతో పాటు యోగ, స్పోకెన్ ఇంగ్లీష్ సాంస్కృతిక అంశాలపై ఈ శిభిరంలో శిక్షణ ఇవ్వనున్నందున విద్యార్థులు హాజరయ్యేలా




తల్లిదండులు ప్రోత్రహించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు మధు, పీడీఎం యాదగిరి, ఉపాధ్యాయులు బాలు, సైదులు, -లాల్ సాహెబ్, శ్రీలక్ష్మి, వెంకటేశ్వర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఇబ్బందులను వెంటనే తీర్చిన మంత్రి పొంగులేటి

**- అందుబాటులో ఉండి పర్యవేక్షణ చేసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్**

నిజం చెపుతాం న్యూస్, నేలకొండపల్లి. మే 05 ( తోళ్ళ గురునాథం పాలేరు నియోజకవర్గం ప్రతినిధి) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ లోని కొనుగోలు కేంద్రంలో కాటాలు వేసిన ధాన్యం దగ్గరుండి లారీలో తరలిస్తున్న మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కాటాలు వేసిన ధాన్యం లారీల కొరత తో తరలించక పోవడంతో ఈ విషయాన్ని మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకొని వెంటనే స్పందించిన మంత్రి. ధాన్యం తరలించేందుకు ఏర్పాటు చేశారు. దీంతో మార్కెట్ కు లారీలు రావడం తో చైర్మన్ సీతారాములు కాటాలు వేసిన ధాన్యాన్ని దగ్గరుండి లారీలలో లోడ్ చేయించారు. రైతుల ఇబ్బందులు తీర్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి రైతులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్లో ఉన్న రైతులు మాట్లాడుతూ మా యొక్క కష్ట సుఖాలు ప్రత్యక్షంగా చూసిన



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సీతారాములు వెంటనే స్పందించి మా యొక్క విషయం మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు కూడా తక్షణ స్పందించి మాకు ఇబ్బందులు కలగకుండా తక్షణ సహాయం చేసి మార్కెట్లో ఉన్న మా ధాన్యాన్ని లారీల ద్వారా వెంటనే లోడు చేయించినందుకు మార్కెట్ చైర్మన్ కి మరియు మంత్రి కి మా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని రైతుల అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవింద రావు, రైతులు, ప్రజలు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం...

తల్లాడ మే 5 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు రేపు జరగబోయే ఆశా డే ప్రాధాన్యత గురించి అడిగి తెలుసుకున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న ఏసు అదేవిధంగా రేపు ఆశా వర్కర్లకు చట్టాలపై హక్కులపై అవగాహన కార్యక్రమం చేయుటకు పర్మిషన్ ఇవ్వండి అని అడగగా వెంటనే స్పందించి అవకాశం ఇచ్చినటువంటి వైద్య బృందానికి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను యొక్క ప్రోగ్రామ్స్ అవకాశం ఇచ్చినట్టు వంటి డాక్టర్స్ మరియు సుజాత నర్సింగ్ లత నర్సింగ్ లక్ష్మి శుభదేవి నాగమణి సురేందర్ తదితరులు పాల్గొనడం జరిగినది ఇట్లు



హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

# కరకగూడెం చిరుమళ్ళ గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగు సందర్శించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పర్యటంలో భాగంగా కరకగూడెం చిరుమళ్ళ గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగు బ్రిడ్జి ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా బ్రిడ్జి సైడ్ వాల్ కోతకి గురి కావడంతో



ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పెద్దవాగు బ్రిడ్జిని సందర్శించి రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని తగు అధికారులతో ఫోన్లో మాట్లాడి బ్రిడ్జి సైడ్ వాల్ నిర్మాణ పనులకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది, ఇకపై బ్రిడ్జి సైడ్ వాల్ కోతకి గురికాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి కరకగూడెం ఎమ్మార్వో నాగప్రసాద్ ప్రభుత్వ అధికారులు కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఇక్బాల్ హుసేన్ మాజీ సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి తిరుపతయ్య మండల నాయకులు యర్ర సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.ఆర్.ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

నిజం చెపుతాం న్యూస్, గుదిమల్ల. మే 05 ( తోళ్ల గురునాథం కోదాడ నియోజకవర్గం ప్రతినిధి ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం రూరల్ మండలం గుదిమల గ్రామానికి చెందిన సుమారుగా 85970/- రూ.ల చెక్కులను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారస్ మేరకు వచ్చిన చెక్కులను క్యాంప్ కార్యాలయం లో క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి గారి చేతుల మీదుగా (సీ.ఎం.ఆర్.ఫ్) చెక్కుల పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజకీయ ప్రముఖులు, పెద్దలు, అభిమానులు, లబ్ధిదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతితో అన్ని సమస్యలు తీరుతాయి

**- ధరణితో రైతులు మోసపోయారు.**
**- రైతుల భూ కష్టాలు తీర్చడం కోసమే ఈ భూ భారతి**
**- భూ భారతి అవగాహన సదస్సులో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

బోనకల్, మే 5. నిజం చెపుతాం:కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల అన్ని భూ సమస్యలు తీరుతాయని అన్నారు. నాయకులు మాట్లాడుతూ గత పాలకులు చేసిన ధరణి చట్టంతో రైతులు మోసపోయారని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో గల రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూ భారతి చట్టం %-% ) పై అవగాహన సదస్సు కు వ్యవసాయ శాఖ అధికారులు లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ.... భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలు తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి మానస పుత్రికగా భూ భారతి నిలుస్తుందన్నారు.



రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా భూమి వివరాలను అధికారులు చేపడుతున్న సర్వేల్లో సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం రైతుల భవిష్యత్తు కోసమేనని అన్నారుఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై, వారి సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు గ్రామస్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వివరించారు.ఈ అవగాహన సదస్సులో , మండల తహసీల్దార్ అన్నిశెట్టి పున్న%శీ%చందర్, ఆర్ ఐ మైతిలి, మాజీ జెడ్పిటిసి సుధీర్, పంచాయతీ కార్యదర్శిలు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మ గౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను రద్దు చేయాలి

**- మహిళా సంఘం (ఐద్వా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి.సీతలక్ష్మి...**

భద్రాచలం మే 5( నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా 7 తారీకు హైదరాబాదులో జరిగే మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అందాల పోటీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు హత్యలు నియంత్రించే దానిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అందాల పోటీల పేరుతో 255 కోట్లు ఖర్చు పెడుతున్నారు.మీరు హామీలు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయండి.మిస్ వరల్డ్ పోటీలకు ఖర్చుపెట్టే డబ్బు చదువుకునే అమ్మాయిలకు, ఉపాధి కల్పించండి.మీరు జరుపుతున్న అందాల పోటీలు ఎవరికోసంఉపయోగపడుతుంది.ఈఅందాల పోటీలు కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయండి ప్రతి కుటుంబంలో మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు అమలు




చేయలేదన్నారు.వృద్ధులు వితంతువులు పెన్షన్లు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు మీరు ఇచ్చిన 6 గ్యారంటీలు పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు డబుల్ బెడ్ రూమ్లో ప్రతి మహిళకు 2500 అమలు చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని ఈరోజు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షురాలు నాదెళ్ళ లీలావతి ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు జి రాధ, జి నాగలక్ష్మి, డి కనక శ్రీ, కే రమణ, సి హెచ్ హైమావతి, టీ లక్ష్మి,గంగ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభం

**- వ్యవసాయ విస్తరణ అధికారి కోమరం లక్ష్మణరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ ఐడి విధానంలో బాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుండి ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించిందని వ్యవసాయ విస్తరణ అధికారి కోమరం లక్ష్మణరావు తెలిపారు. సోమవారం గుట్టమల్లారం రైతు వేదిక నందు పార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏఓ రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ నందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో రైతులు తప్పని సరిగా తమ భూములను ఆన్లైన్ ద్వార రిజిస్ట్రేషన్ చేసేకోవాలి తెలిపారు. కేంద్రం ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే డిజిటల్ గుర్తింపు కార్డు అందజేస్తుందిని అన్నారు. 11 నెంబర్ల ఐడిలో రైతు పేరు, ఆధార్, పోన్ నెంబర్, పాస్బుక్ వివరాలు, భూమి రకం, సాగు వివరాలు ఉంటాయని తెలిపారు. కేంద్ర



వథకాలైన కిసాన్ నిధి, ఫసల్ బీమా, సాయిల్ హెల్త్ కార్డుకు ఈ ఐడి కార్డు తప్పనిసరి అని తెలిపారు. రైతులందరు పార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పని సరిగా నమోదు చేసుకోని కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# భద్రాచలంలో అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

చర్ల. మే 5 (నిజం చెపుతాం )భద్రాచలం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న జమ్ముల సతీశ్ అనారోగ్యంతో మరణించారు. చర్ల మండలం తేగడ గ్రామానికి చెందిన ఆయనకు భార్య, ఒక పాప బాబు ఉన్నారు. భార్య ప్రభుత్వ ఉపాధ్యా యురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. కానిస్టేబుల్ మృతితో తేగడ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# తవ్వకుంటే తవ్వుకోనివ్వండి....







**- తాము చేసేది ఏమీ లేదు**

**- వెళ్లాం చూశాం వచ్చాం చర్యలు శూన్యం**

చర్ల, ఏప్రిల్ 05(నిజం చెపుతాం)అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు తవ్వకుంటే తవ్వకొనివ్వండి తాము చేసేది ఏమీ లేదని అంటున్నారు.గత నాలుగు రోజులుగా చర్ల మండలంలో జోరుగా అక్రమ గ్రామర్ తోలకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు చలనం లేదనే చెప్పాలి.అయితే వార్తలు కథలాలతో కదిలిన అధికారులు ఎట్టకేలకు గ్రావెల్ తవ్వుతున్న ప్రాంతానికి వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇంతవరకు బానే ఉన్నప్పటికీ నిజం న్యూస్ ఆరా తీస్తే ఉన్నతాధికారులకు రిపోర్ట్ పంపిస్తామని అంతకుమించి తాము చేసేదేమీ లేదని చేతులెత్తేశారు.కనీసం రెవిన్యూ భూమికి సంబంధించిన ఏ సర్వేనెంబర్ భూమీలో తవ్వారు అని అడిగినప్పటికీ చెప్పడానికి కూడా అధికారులు సాహసించలేదు అడిగితే తవ్వకుంటే తవ్వకొనివ్వండని అది తమ భూమిని మీకు వచ్చిన బాధ ఏంటనే రీతిగా సమాధానం ఇచ్చారు.తాసిల్దార్ తీరుపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదవాడికి ఒక న్యాయం ఉన్నోడికి ఒక న్యాయమా అంటూ మండిపడుతున్నారు.తాము అవసరం ఉండి ట్రక్కు గ్రావెల్ తెస్తే ముప్పు తిప్పలు పెట్టే అధికారులు ఇసుక ర్యాంపులకు దారులు వేయడానికి వేలాది ట్రిప్పులకు ఎలా అనుమతులు ఇస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అనుమతి లేవకుంటే వాటిని అడ్డుకోవడానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నిస్తున్నారు...

**ఫారెస్ట్ అధికారులకు ఉన్న పవర్ రెవెన్యూ అధికారులకు ఉండవా? ....**

ఫారెస్ట్ అధికారులకు ఉన్న పవర్ రెవెన్యూ అధికారులకు ఉండవా అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.. వారం రోజుల క్రితం ఆర్ కొత్తగూడెం కేంద్రంగా మూడు భూములు అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతుంటే సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు సంఘటన ప్రాంతానికి వెళ్లి గ్రామర్ తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకొని కేసు కట్టి సీజ్ చేశారు... అంతటితో వదిలేయకుండా రెండు లక్షల రూపాయలకు పైగా జరిమానా విధించారు.ఫారెస్ట్ కు సంబంధించిన భూమి తవ్వకాలకు తమదైన శైలిలో చర్యలు తీసుకున్నారు... అయితే ఇదే పని రెవెన్యూ అధికారులు ఎందుకు చేయడం లేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు... రెవిన్యూ భూముల్లో తవ్వకాలు చేస్తున్న వ్యక్తులకు అధికారులు అండగా నిలుస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు... ఇప్పటికైనా ఆర్డీవో స్థాయి అధికారులు స్పందించి చర్ల మండలంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తోలకాలకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భద్రాద్రి ఫ్లెక్స్ ప్రింటింగ్ సమావేశం...



భద్రాచలం మే 5 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పట్టణంలో భద్రాద్రి ఫ్లెక్స్ప్రింటింగ్అసోసియేషన్ సభ్యుల సమావేశం సోమవారం అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. యూనియన్ ఏర్పడి రెండు నెలలు ముగియడంతో యూనియన్ దిశ నిర్దేశాలు, ఫ్లెక్స్ ప్రింటింగ్ ధరలపై మరియు యూనియన్ పటిష్టతపై సమావేశంలో సభ్యులందరూ చర్చించడం జరిగింది. అదేవిధంగా సభ్యులందరూ యూనియన్ కట్టుబాట్లకు కట్టుబడే విధంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి కొలిపాక నరసింహ స్వామి, కోశాధికారి బూరి రాధాకృష్ణ సభ్యులు విజయ్, దూది సతీష్, నజీర్ పాల్గొన్నారు.

# శ్రద్ధ డి అడిక్షన్ - రిహాబి లిటిషన్ సెంటర్‌ను తనిఖీ చేసి సీజ్ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 4 ( నిజం చెపుతాం )నల్గొండ జిల్లాకు చెందిన 33 సంవత్సరాల పాండు నాయక్ అనే రోగి మరణించిన సంఘటన నేపథ్యంలో వచ్చిన వార్తల ఆధారంగా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఉమా గౌరీ మరియు జిల్లా మహిళా అభివృద్ధి మరియు బాలల సంక్షేమ శాఖలకు చెందిన అధికారుల బృందం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని పర్వతాపూర్, మేడిపల్లి (వి %ఁ% ఎం), మల్లికార్జున నగర్‌లోని డోర్ నం. 1-83 వద్ద ఉన్న శ్రద్ధ డీ-అడిక్షన్ సెంటర్ %ఁ% రిహాబిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేసింది.ఈ కేంద్రాన్ని అనుమతులు లేకుండా శ్రీ మధు కుమార్ కొర్లపాటి నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇతనికి ఎటువంటి వైద్య అర్హతలు లేవు. తనిఖీలో ఈ కేంద్రం అవసరమైన అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు.తనిఖీ సమయంలో కేంద్రంలో మొత్తం 17 మంది రోగులకు అనధికార వ్యక్తులచే చికిత్స జరుగుతున్నట్లు గుర్తించారు. వెంటనే వారి తల్లిదండ్రులు/సంరక్షకులను సంప్రదించి, రోగులను వారికి అప్పగించారు. అందులో ఇద్దరిని వారి కుటుంబ సభ్యుల సమ్మతితో ఇతర అనుమతిప్రాప్త కేంద్రాలకు తరలించారు.అర్హత కలిగిన వైద్యులు ఉన్నారని తప్పుడు ప్రచారం చేస్తూ, వ్యసనం, మానసిక ఆరోగ్య సమస్యలు లేదా శారీరక గాయాల నుండి కోలుకోవడానికి పేషెంట్లకు మందులు, ఇంజెక్షన్లు ఇవ్వడం ద్వారా బెడ్‌లతో కూడిన సౌకర్యంలో చికిత్స అందిస్తున్నట్లు గుర్తించారు. ఇది అనధికారికంగా క్లినిక్/ఆసుపత్రిగా నడుస్తోంది.ఇది ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రూల్స్, 2013లోని రూల్ 8(2)(9) (%+.వ.వీ.ా%. నం.129, తేదీ: 08.08.2013)ఇ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టంలోని సెక్షన్లు 9, 11, 12(2) ఉల్లంఘించి, రిజిస్ట్రేషన్ లేకుండా డీ-అడిక్షన్ సెంటర్ నడపడం, అర్హత కలిగిన వైద్య నిపుణులు లేకపోవడం, అలాగే శిక్షణ పొందిన డాక్టర్లు లేదా నర్సింగ్/పారామెడికల్ సిబ్బంది లేకుండానే ఈ కేంద్రం నిర్వహించడం జరిగింది.పై వాస్తవాల ఆధారంగా, అనధికార మరియు చట్టవిరుద్ధ వైద్య పద్ధతుల వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు, శ్రద్ధ డీ-అడిక్షన్ సెంటర్ %ఁ% రిహాబిలిటేషన్ సెంటర్‌ను, శ్రీ మధు కుమార్ కొర్లపాటి నిర్వహణలో ఉన్న ప్రాంగణాన్ని తక్షణమే సీజ్ చేయడం జరిగింది.ప్రజలు ఇలాంటి అనధికారిక కేంద్రాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అర్హత కలిగిన వైద్యులు మరియు రిజిస్టర్డ్ సంస్థలను మాత్రమే ఆశ్రయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (కీసర డివిజన్) డా. సత్యవతి, జిల్లా మహిళా అభివృద్ధి మరియు బాలల సంక్షేమ శాఖ సిడిపిఒ స్వాతి, సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి , సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగ అరెస్ట్.. రిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05 (నిజం చెపుతాం):- నిజామాబాద్ నగరంలోని 1వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవిత కాంప్లెక్స్ లో షేక్ కరీం ముద్దీన్ స్కూటీని ఎత్తుకెళ్లిన బైక్ దొంగను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్ హెచ్ వో రఘుపతి ఆదివారం తెలిపారు. ఎస్ హెచ్ వో తెలిపిన ప్రకారం. ఈనెల 2న మధ్యాహ్నం 1గంటకు పార్కు చేసి కవిత కాంప్లెక్స్ లో పని ముగించుకొని 15 నిమిషాల తర్వాత వచ్చి చూసే సరికి స్కూటీ దొంగిలించారని షేక్ కరీంముద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

# రైల్వే స్టేషన్లో బాంబు ఫేక్ కాల్ నిందితుడి అరెస్టు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05 (నిజం చెపుతాం):-నిజామాబాద్ రైల్వే స్టేషన్లో బాంబు ఉందని ఈ నెల 2వ తేదీన డయల్ 100కు ఫోన్ వచ్చింది. దీంతో వన్ టౌన్ ఎస్ ఎచ్ ఓ రఘుపతి సిబ్బందితో కలిసి డాగ్ స్క్వాడ్, బీటీ టీం సాయంతో రైల్వే స్టేషన్లో క్షుణ్ణంగా పరిశీలించారు. బాంబు లేదని నిర్ధారించున్న పోలీసులు కీసర మండలానికి చెందిన శ్రీమంత్ గౌడ్ ఫోన్ చేసినట్లు గుర్తించారు. దీంతో సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు సోమవారం చెప్పారు.

# పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారం అందించిన గోనె శైలజ శ్రీకాంత్

**- మంచి ఫలితాలు సాధించిన చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను సన్మానించిన గోనె శ్రీకాంత్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 5 ( నిజ%ఁ% చెపుతా%ఁ%) చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల 2024-25 %ూజ% ఫలితాలలో 82 శాతం ఉత్తీర్ణత సాధించారు.పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బిజెపి చిల్కానగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోనె శైలజ శ్రీకాంత్ మంచి మార్కులు సాధించిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.10,000/- నగదు బహుమతి అందజేసి విద్యార్థులను శాలువతో సత్కరించారు. గోనె శైలజ శ్రీకాంత్ మాట్లాడుతూ ఉప్పల్ మండలంలోనే ఉత్తీర్ణత శాతంలో రెండో స్థానంలో ఉండటం గొప్ప విషయమని అలాగే మండలంలో అక్షయ వ్యక్తిగతంగా 540 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచిందని టీచర్ల కొరత లేకుంటే విద్యార్థులు ఇంక మంచి ఫలితాలు సాధించేవారని గోనె శైలజ శ్రీకాంత్ అన్నారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషిని కొనియాడుతూ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి ని ఉపాధ్యాయురాలు నసీమా ని శాలువతో సత్కరించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర ఉందని గోనె శైలజ శ్రీకాంత్ తెలియచేశారు. ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి మాట్లాడుతూ సైన్స్,ఇంగ్లీషు సబ్జెక్టు లకు ఈసంవత్సరం బోధనకు మొదటి ఆరు నెలలు టీచర్లు లేరని విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు గోనె శ్రీకాంత్ మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి జిల్లా కలెక్టర్ డి ఈ ఓ దృష్టికి తీసుకెళ్లి ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేయించారు ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.గోనె శ్రీకాంత్ కృషి వల్ల విద్యార్థులు మంచి మార్కులు సాధించారని అంజిరెడ్డి అన్నారు.ఈసందర్భంగా గోనె శ్రీకాంత్ కు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, కావాలి నర్సింహ, పోలోజు శ్రీనివాస్ చారి, పెరుమాళ్ శివ కుమార్, నక్కబోయిన కేశవులు, గుర్రాల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# 'మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05(నిజం చెపుతాం):-స్త్రీల ఆత్మగౌరవాన్ని భంగ పరిచే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీ డబ్ల్యూ ఓ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం వారు అధికారులకు వినతిపత్రం అందజేశారు. పీ డబ్ల్యూ ఓ జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్ల అప్పుగా తెచ్చి రాష్ట్రానికి అనవసరమైనటువంటి అందాల పోటీలకు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు.

# ఘనంగా డీకే అరుణ జన్మ దినోత్సవ వేడుకలు...





నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 05 ( నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలోని లోని శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎంపీ. డీకే అరుణ జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు కోలాహలం నడుమ జన్మదిన స వేడుకలు జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ డీకే అరుణ ను గజమాలతో సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్ అరుణమ్మ జన్మదినం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఎంపీ అరుణమ్మ సర్టిఫికెట్లు అందజేశారు. అరుణమ్మ మాట్లాడుతూ ఎంపీగా గెలిచిన తర్వాత పార్టీ నాయకులతో కలిసి పుట్టిన రోజు వేడుకలు జరుపు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నా పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన రక్తదానం శిబిరం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోష దయకమన్నారు. రక్తహీనత ఉన్న వారికి సహాయం చేసేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు.నాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగురావ్ నామాజీ, రతన్ పాండు రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్, నాయకులు రఘువీర్ యాదవ్, సిద్ది వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ పౌరులను దేశం నుంచి వెళ్లగొట్టాలి'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05 (నిజం చెపుతాం):-పాకిస్థాన్ పౌరులను ఈ దేశం నుంచి వెళ్లగొట్టాలని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా, పైడి రాకేశ్రెడ్డి పోలీస్ కమిషనర్ సాయిచైతన్యకు వినతిపత్రం అందజేశారు. పహల్గాంలో హిందువుల పైన జరిగిన ఉగ్రవాద చర్య తర్వాత పాకిస్థాన్ పౌరులు భారతదేశం విడిచి పోవాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనను కఠినంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో పాకిస్థాన్ పౌరసత్వం ఉన్న వ్యక్తులను వెళ్లగొట్టాలని కోరారు.

# అరుణోదయ రామారావు స్ఫూర్తితో ముందుకు'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05 (నిజం చెపుతాం):- అరుణోదయ రామారావు అమరత్వ స్ఫూర్తితో ప్రజా కళాకారులు ముందుకు సాగాలని అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు కళాకారులకు పిలుపునిచ్చారు. రామారావు 6వ స్మారక సభ కోటగల్లిలోని ఎన్ ఆర్ భవన్లో నిర్వహించారు. రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కళ ప్రజల కోసమే అని పేర్కొన్నారు. ప్రలోభాలకు లొంగకుండా, బెదిరింపులకు భయపడకుండా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సైన్యాధిపతిగా సేవలందించారని కొనియాడారు.

# వ్యవసాయాధారిత పరిశ్రమలకు రూ.లక్ష కోట్లు:ఎంపీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05 (నిజం చెపుతాం):- వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కేంద్రం ప్రభుత్వం రూ. లక్ష కోట్లు ఇస్తోందని ఎంపీ అర్వింద్ అన్నారు. సోమవారం జక్రాన్పల్లి మండలం మనోహరాబాద్లో సోమవారం "ఇందూరు పసుపు" తయారీ ఇండస్ట్రీ ప్రారంభోత్సవ సభలో ఎంపీ మాట్లాడారు. జిల్లాలో ప్రగతిశీల రైతులున్నారని, వారికి ప్రతి పంటపై అవగాహన ఉందన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు అందజేస్తామన్నారు.

# శ్రీరంగాపురం మండల బీసీఎఫ్ అధ్యక్షులుగా బోలోమోని ఆంజనేయులు

– శ్రీరంగాపురం మండలం రిపోర్టర్ 05 (నిజం చెపుతాం)వెనుకబడిన కులాల సమాఖ్య (బి సి ఎఫ్) వనపర్తి ఉపాధ్యక్షులుగా వనపర్తి టౌన్ నివాసులు వి.సురేందర్ శ్రీరంగాపురం మండల అధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన బోలామోని ఆంజనేయులు గార్ల కు రాష్ట్ర అధ్యక్షులు నాగనామోని చెన్న రాములు నియామక పత్రాన్ని అందచేశారు.అలాగే వనపర్తి మండలం ఎస్సి కులాల సమాఖ్య (ఎస్సీఎఫ్) అధ్యక్షులుగా చిమనగుంట పల్లి దండు లక్ష్మయ్య,ను మరియు పెద్దమందడి మండల అధ్యక్షులు గా పామిరెడ్డి పల్లి కి చెందిన పానుగంటి వెంకటయ్య కు ఎస్సీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బహుజన రమేష్ నియామక పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బోలామోని ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు ఫూలే వెట్టి చాకిరి, బానిసత్వ నిర్మూలన ఉద్యమ స్ఫూర్తి, బాబా సాహెబ్ అంబేద్కర్ బీ సీ, ఎస్సి, ఎస్టీ, మరియు మైనారిటీ ల రాజ్యాధికార పోరాటమే మార్గం గా ఎంచుకుని దాదా సాహెబ్ కాన్షి రామ్ పని విధానం తో రాష్ట్రం లో సామాజిక బహుజన రాజ్యాన్ని సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీ సి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవంతు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తిరుపతయ్య యాదవ్, బీ సి ఎఫ్



వనపర్తి జిల్లా అధ్యక్షులు కురుమయ్య ముదిరాజ్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, పెబ్బేరు మండల అధ్యక్షులు కంచిరావు పల్లి మన్యం ముదిరాజ్, కొత్త కోట మండల అధ్యక్షులు గంగాధర్, మైనారిటీ ఫెడరేన్ కొత్తకోట మండల అధ్యక్షులు ఖాదర్భాషా,మహిళా నాయకురాలు జనంపేట లీలావాతమ్మ, శ్రీరంగాపురం ఎస్సీ ఎఫ్ సభ్యులు సంపత్ కుమార్, వనపర్తి కృష్ణయ్య బీ సి ఎఫ్ మరియు ఎస్సి ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 5 ( నిజం చెపుతా%శీ%)తుమాటి గోపికృష్ణారెడ్డి తండ్రి శ్రీనివాసరెడ్డి, వయసు 27 సంవత్సరాలు, వృత్తి హాస్టల్ బిజినెస్, నివాసం ప్రేమలత అపార్ట్మెంట్ డిమార్ట్- అన్నోజిగూడ, స్వగ్రామం కోదాడ సూర్యాపేట జిల్లా సోమవారము ఉదయము సుమారు1: 40 గంట నిమిషాలకు అతడి యొక్క టూవీలర్ గ్లామర్ బైక్ పైన చైతన్యపురి నుండి అన్నోజిగూడ కు వస్తూ మార్గమధ్యంలో నాగోల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 819



దగ్గర యూటర్న్ తీసుకుంటుండగా ఉప్పల్ నుంచి నాగోలు వెళు ్తన్నటువంటి గుర్తు తెలియని ఒక లారీ డ్రైవర్ లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ గోపికృష్ణారెడ్డి బైకును ఢీకొట్టగా అతడు రోడ్డుపై పడిపోవడంతో లారీ అతని తొక్కించుకుంటూ సుమారు 10 మీటర్ల దూరం ఈడ్చుకొని వెళ్ళింది అందువల్ల తీవ్ర గాయాలు కలిగి శరీరం నుజ్జు నుజ్జు అయిపోయి గోపికృష్ణారెడ్డి రోడ్డుపైన అక్కడికక్క చనిపోవడం జరిగింది, మృతుడికి రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది, సంతానం లేరు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు, పోలీసు వారు కేసు నమోదు చేసి గుర్తుతెలియని లారీ కోసం గాలింపు చర్యలు చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లా గ్రామీణ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రైజ్ మనీ సీల్డ్ అందజేత..

శ్రీరంగాపూర్ మండలం రిపోర్టర్ 05 (నిజం చెపుతాం)శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోరిక మేరకు వారి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జల్లెల చిన్నారెడ్డి తనయుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి నేషనల్ కోఆర్డినేటర్ ప్రైజ్ మనీ 20000 అందజేయడం జరిగింది. శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ సీల్డ్ ను ఇవ్వడం జరిగింది, డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, బిజీగా ఉన్నందున క్రికెట్ టోర్నమెంట్ కొనసాగింపుగా శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ ని బహుమతుల ప్రధానం చేయాలని సూచించడం జరిగింది. కావున రాములు యాదవ్ ప్రైజ్ మనీ సీల్డ్ ను గెలుపొందిన క్రీడాకారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు కలిసి పని చేయడం నేర్పిస్తుందని తమ



గ్రామానికి సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికే మంజూరు చేయాలి

## - మడిపడిగ చంద్రశేఖర్ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు

జనగాం జిల్లా మే 5 (నిజాం చెపుతం):జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ గారికి బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు మంజూరు చేయకుండా,కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేస్తున్నారని,కాబట్టి ప్రభుత్వ అధికారుల ద్వారా గ్రామ సభల ఏర్పాటు చేసి అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో



బహుజన్ సమాజ్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ జేరిపోతుల మల్లేశం, నియోజకవర్గ నాయకులు తాండ్ర అఖిల్,కొమ్ము శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు కృషిచేయాలి





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 05 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టర్ చాంబర్లో రెడ్కో, విద్యుత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ తో జిల్లాలో సోలార్ విద్యుత్ ప్లాంట్ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ విద్యుత్ వాడకాన్ని తగ్గించుకొని దీర్ఘకాలికంగా ఆదాయం సముపార్జించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను ప్రోత్సహిస్తుందని ఈ విషయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రెడ్కో యం.డి. మనోహర్ రెడ్డి ని ఆదేశించారు. సోలార్ విద్యుత్ ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పి.యం. సూర్య ఘర్ , పి.యం. కుసుమ్ పథకాలను అమలు చేస్తుంది. 5000 గృహాల కంటే ఎక్కువ ఉన్న రెవెన్యూ గ్రామాల్లో మోడల్ సోలార్ విలేజెస్ పోటీలను నిర్వహిస్తుందని, ఏ గ్రామంలో అయితే ఎక్కువ గృహాలు సోలార్ ప్యానెల్ పెట్టుకొని విద్యుత్ ఆదా చేస్తాయో అట్టి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా సౌర విద్యుత్ ఉపకరణాలకు రూ. ఒక కోటి అందించడం జరుగుతుంది. అదే విధంగా విద్యుత్ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో వ్యవసాయ పొలంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యుత్ శాఖకు అమ్ముకోవడం వల్ల ఒక యూనిట్ కు 3.13 పైసలు సంపాదించుకోవచ్చు. పి.యం. సూర్య ఘర్ పథకంలో గృహ సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొంత సబ్సిడీ ఇస్తుంది. కుసుమ్ పథకం కింద అయితే బ్యాంక్ ద్వారా 75 శాతం రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఇందులో 4 శాతం బ్యాంక్ వడ్డీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది.జిల్లాలో సౌర విద్యుత్ ప్యానెల్ విస్తరణకు పంచాయతీ సెక్రెటరీ లు, ఎంపీడీఓ లతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు మీసేవ కేంద్రంలో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో మీసేవ కేంద్ర నిర్వాహకులకు శిక్షణ ఇప్పించాలని రెడ్కో డి.యం. ని ఆదేశించారు.అదనకు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రెడ్కో డి.యం. మనోహర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖర్, డి.ఎల్.పి. ఒ రఘునాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలనీ కేంద్ర మంత్రి నితిన్ గట్కారీనీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 5 ( నిజం చెపుతా%శీ% )ఉప్పల్ ఎలివేటెడ్ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలనీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కా రీ ని అంబర్ పేట లో ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం జరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. వెంటనే ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పనులు సత్వరం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.సానుకూలంగా



స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గట్కరి త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 05 (నిజం చెపుతాం) సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు



సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 05 (నిజం చెపుతాం)రెవెన్యూ సదస్సు నిర్వహణకు పైలెట్ మండలంగా గోపాలపేటను ఎంపిక చేసిన నేపథ్యంలో సోమవారం చెన్నూరు, జయన్న తీర్మలాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జయన్న తీర్మలాపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. మొత్తం వచ్చిన దరఖాస్తులు, ఏ రకమైన దరఖాస్తులు వచ్చాయో స్వయంగా పరిశీలించారు. చెన్నూరు గ్రామంలో మొత్తం 36 దరఖాస్తులు, జయన్న తీర్మలాపూర్ గ్రామంలో 25 వెరసి 61 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసిల్దార్ పాండు వివరించారు. అందులో సెక్సేషన్ 18, మిస్సింగ్ సర్వే 2, పెండింగ్ మ్యుటేషన్ 1, డిజిటల్ సైన్ 1, ఎక్స్టెంట్ వెరియషన్ 2, నేమ్ కరెక్షన్ 5, పార్ట్ బి 1, అసైన్డ్ పట్టా 3, ఇతరములు 28 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.కలెక్టర్ స్పందిస్తూ సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేయాలని, సక్సేషన్ కు సంబంధించి వెంటనే నోటీస్ లు జారీ చెయ్యాలని సూచించారు. కుటుంబ సభ్యుల ధృవ పత్రాలకు ఒక మీసేవ సిబ్బందిని సిస్టమ్ తో పాటు వెంట కూర్చోబెట్టుకొని త్వరగా అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్పేట తహసిల్దార్ పాండు, తహసిల్దార్ రాజు, డిటి తిలక్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# సొమ్ము కేంద్ర ప్రభుత్వనిధి ఆర్బాటం రేవంత్ ప్రభుత్వానిది






**- పట్టణ అధ్యక్షుడు కే.హరి భూషణ్ పటేల్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 05 (నిజం చెపుతాం)షాద్ నగర్ మున్సిపాలిటీలో గల 9,14,25,27, వార్డులలోని రేషన్ షాపులను సందర్శించిన షాద్నగర్ బిజెపి మున్సిపల్ నాయకులు పట్టణ అధ్యక్షుడు కే.హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో రేషన్ షాపులలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో గడిచిన ఐదు సంవత్సరాలుగా ఉచిత రేషన్ బియ్యం ఇస్తూ రాబోయే మరో ఐదేళ్లపాటు ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని సంకల్పించిన సందర్భంగా షాపుల వద్ద నరేంద్ర మోడీ చిత్రపటంతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించి మరి మరియు లబ్ధిదారులతో మాట్లాడి రేషన్ షాపుల వద్ద సక్రమంగా డీలర్ తూకం సరైన విధానంలో ఇస్తున్నారా లేదా అని చెక్ చేసి ప్రతి ఒక్క లబ్ధిదారుడు తమకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని మీరు వేలిముద్ర వేసే క్రమంలో వచ్చే స్లిప్ పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ దానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇస్తుంది అనేది గమనించుకొని రాబోవు రోజులను బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వికసిత్ భ రత్ లక్ష్యంగా స్థానిక సంస్థలతో పాటు రాబోవు ఎలక్షన్లు ఏవైనా కూడా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టి గెలిపించవలసిందిగా లబ్ధిదారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ మల్చల మురళి గారు బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్, వంశీకృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోయ కురుమయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం రుషికేశ్, ఉపాధ్యక్షుడు మల్చలం రాము, ప్రధాన కార్యదర్శి జంబుల నరసింహ, మధు, అంజి, మహేష్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# బి నా పాక తీయాలంటే పది లక్షలు నగదు లేదా రెండు సెంట్లు భూమి ఇవ్వాలి



**- యువరైతుకు ఓ ఆక్రమణదారుడు హుకుం**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మే 5:-నా పాక ప్రభుత్వానికి చెందిన పోరంబోకు స్థలంలో వేసాను అది తీసివేయాలంటే నీ పొలంలో రెండు సెంట్ల భూమి లేదా పది లక్షలు నగదును ఇవ్వాలని ఓ ఆక్రమణదారుడు ఒక యువరైతుకు హుకుం జారీ చేశాడు. ఎంతమందితో చెప్పించినా అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ నా వైపు ఉన్నారని అందువల్ల నేను చెప్పిన డిమాండ్లకు నీవు తలొగ్గాల్సిందే అంటూ ఆ ఆక్రమణ దారుడు ఆ యువ రైతును ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ వ్యవహారంనకు సంబంధించి సోమవారం కాకినాడ కలెక్టర్ గ్రీవెన్స్ కార్యక్రమంలో రైతు వంకా భాస్కరరావు అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ పెదపూడి మండలం రామేశ్వరం గ్రామం నుండి మాధవపట్నం వెళ్లే రెండో పుంత స్మశానం రోడ్డు వద్ద తనకు సుమారు 60 సెంట్లకు పైగా పంట భూమి ఉందన్నారు. ఆ భూమిని ఆనుకొని ఉన్న ఆర్అండ్బి రోడ్డుపై దేసిశెట్టి దుర్గ అనే వ్యక్తి గేదెల పాక వేసుకొని ఆక్రమించాడన్నారు. అంతేగాక భాస్కర రావుకు చెందిన పొలంలో పంటకు అనుకుని ఉన్న కాలువను జెసిబితో తవ్వించేసి పంటకు నీరు వెళ్లకుండా పెద్ద గొయ్యి ఏర్పరచారన్నారు. ఇదేమని అడిగితే తనకు ఈ మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సంబంధాలు ఉన్నాయని తనను ఎవరూ ఏం చేయాలని తాను ఈ పాకను తొలగించాలంటే రెండు సెంట్లు లేదా భూమి 10 లక్షలు నగదు ఇచ్చుకోవాలని డిమాండ్ చేశారన్నారు. ప్రభుత్వ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించిన దేసిశెట్టి దుర్గపై సంబధిత అధికారులకు భాస్కర రావు వినతి పత్రాలు అందించినా ఇంతవరకు వారు స్పందించకపోవడం విచారకరమన్నారు. చేతికి వచ్చిన పంటను కోసుకొని ఆరబెట్టుకునే ఈ స్థలంలో ఆక్రమణదారుడు దేసిశెట్టి దుర్గ పాకను వేసుకొని తనను బెదిరింపులకు దిగడం తగదన్నారు. తాను చెప్పిన డిమాండ్లకు అంగీకరించాలని వేరెవరికైనా ఫిర్యాదు చేసినా చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేస్తానని ఆక్రమణదారుడు హెచ్చరిస్తున్నట్లు భాస్కర రావు చెప్పారు. ఇటీవల దోమాడ గ్రామంలో ప్రభుత్వ భూమిలో ఉన్న నిర్వాసితుల ఇళ్లను పీకి వేసిన అధికారులు ఆక్రమణదారుడుకి చెందిన పాకను పీకి వేయడంలో ఎందుకు వెనకడుగులు వేస్తున్నారో పలు అనుమానాలకు తావిస్తోంది. పోరంబోకు స్థలంలో వేసిన దుర్గ పాకను అధికారులు తొలగించని పక్షంలో ఇదే తరహాలో పలువురు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఆ పక్కన ఉన్న భూయజమానులను పలు విధంగా డిమాండ్లు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఎస్క్ వేర్ గో కార్డింగ్ ఘనంగా ప్రారంభమైంది...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మే 5 :కాకినాడ బీచ్ రోడ్ లో అంగరంగ వైభవంగా అధునాతన మేళ వాయిద్యాలు తో ముఖ్య అతిథులు మధ్య ఎ స్క్వేర్ గో కార్టింగ్ ఘనంగా ప్రారంభమైంది. చిన్న వయస్సు నుండి పెద్ద వయస్సు వాళ్లకు వినోదాత్మక వాతావరణాన్ని కలిగించేందుకు ఏ స్క్వేర్ గో కార్టింగ్ వాళ్లు గో కార్టింగ్ మరియు ఇండోర్ అండ్ అవుట్డోర్ గేమ్స్ ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఎ స్క్వేర్ గో కార్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డేటి ఆనంద్. చైర్మన్ బొడ్డేటి వెంకటరమణ గజమాలతో మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,,టూరిజం లో భాగంగా ఇటువంటి పెద్ద ప్రాజెక్టులు కాకినాడకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఎంతోమంది ఎంప్లాయిస్ కు జీవనోపాధిగా ఉపయోగపడుతుంది. ఇటువంటి మరెన్నో ఆహ్లాదకరమైన పెద్ద ప్రాజెక్టులు కాకినాడకు రావాలని కోరుకుంటున్నాను అని తెలిపారుఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖర్ కూడ చైర్మన్ తుమ్మల బాబుతదితరులు పాల్గొన్నారు.....

# కాంప్లెక్స్లో ప్రయాణికుల కోసం మంచి నీటి కూలర్..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మే 5: ఆర్టీసీ బస్ కాంప్లెక్స్కి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్ధం చల్లని త్రాగునీరు అందించేందుకు ఒక లక్ష పది వేల రూపాయల విలువైన కూలర్ను అడిగిన వెంటనే అందించిన రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ 1978 ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని కాకినాడ ఆర్టీసీ మేనేజర్ మనోహర్ పేర్కొన్నారు. కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్లో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ 1978 ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కి చెందిన గుముడిలి కుటుంబ సభ్యుల ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ బాదం బాలకృష్ణ అధ్యక్షత వహించగా ట్రస్ట్ సెక్రటరీ నేమాని కళ్యాణి, ప్రసాద్ దంపతులు రిబ్బన్ కత్తిరించి వాటర్ కూలర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రెసిడెంట్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు కాకినాడ పరిసర ప్రాంతాలలో సుమారు 2.5




కోట్ల రూపాయలతో సామాజిక సేవాకార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ జగన్నాధరావు, శీమకుర్తి పాపారావు, అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ, స్టేషన్ మేనేజర్ వి ధర్మరావు, ఎస్ స్వామి, విఆర్ఓ సిహెచ్ వెంకట్రాజు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఆకాశానికి ఎత్తేయడం కాదు...

**- వారి కష్టాలు పట్టించుకోండి...**
**- వారి బాధలను ఆలకించండి..**
**- మరమత్తులకు గురైన పుష్క్యాట్లు..**
**- పట్టించుకోని అధికారులు..**
**- చెత్త సేకరణే ఇక్కడ పెద్ద సమస్య.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే:05చిలకలూరిపేట:అందరూ వీరిని పొగిడేవారే. వీరు చేస్తున్న పనిని ప్రశంసిస్తూ ఆకాశానికి ఎత్తేవారే. కాని వారి కష్టాల గురించి ఎవరికీ సానుభూతి ఉండదు. వారి పరిస్థితులను మెరుగు పరుద్దామన్నా ఆలోచన ఉండదు. వ్యాధులొస్తే వైద్యులు రక్షిస్తారు. అసలు రోగాలు వ్యాప్తి చెందకుండా సమాజాన్ని కాపాడే ప్రయత్నం చేసేవారిలో పారిశుద్ధ్య కార్మికులు ముందువరుసలో నిలుస్తారు. ప్రజారోగ్యంలో కీలక పాత్ర పోషించే పారిశుధ్య కార్మికుల కష్టాలపై కనీస శ్రద్ధ చూపడంలేదు. వేరు వేరు అడంబరాలకు ప్రజా ధనాన్ని లక్షలు వెచ్చించే అధికారులు పారిశుధ్య కార్మికులు అనునిత్యం పనిచేసే పుష్క్యాట్లు గత రెండు సంవత్సరాల కాలం నుంచి పుష్క్యాట్లు మరమత్తులకు గురయ్యాయని,కొత్తవి కొనుగోలు చేయాలని మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు అప్పట్లో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అదిగో.. కొనుగోలు చేస్తున్నాం.. ఇదిగో కొనుగోలు చేస్తున్నాం.. అంటూ ఇలాగే నెట్టుకువచ్చారు.

## పెరిగిన పని ఒత్తిడి....

చిలకలూరిపేట పట్టణంలో జనభా పెరిగింది. పట్టణం వేగంగా విస్తరించింది. కొత్త కొత్త నిర్మాణలు వెలిశాయి. రోజుకు 34 వార్డుల పరిధిలోనే తీసుకుంటే సుమారు 35 టన్నుల చెత్త వెలువడుతుంది. అయినా 20 ఏళ్ల కిందట ఉన్నంతమంది కార్మికులే ఇప్పటికీ పని చేస్తున్నారు. ఒక్కో వీధిలో కాల్వలను శుభ్రం చేయడానికి ఇద్దరు, వ్యర్థాలను ఎత్తడానికి ఇద్దరు, ఊడ్చడానికి ఇద్దరు చొప్పున ఆరుగురు, వార్డులోని మూడు వీధులకు కలిపి 18 మంది అవసరం అవుతారు. అయితే ఇప్పుడు ముగ్గురు నలుగురుకు మించి కేటాయించడం లేదు. ప్రతి 10 వేల మంది జనాభాకు 28 పారిశుద్ధ్య కార్మికులు ఉండాలన్నది నిబంధన. కానీ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే అరకొర సిబ్బంది.. వారూ ప్రైవేటు కూలీలే కావడం గమనార్హం. పట్టణంలో 700 మంది పారిశుధ్య కార్మికులు అవసరమవుతారనేది అంచనా కాగా ప్రస్తుతం 305 మంది ఉన్నారు.వీరిలో 38 మందే శాశ్వత కార్మికులు..



ఇంతటి తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్న కార్మికులకు చెత్త సేకరించి,వాటిని తరలించే పుష్క్యాట్లు సక్రమంగా లేకపోవడం విశేషం.

## క్షేత్రస్థాయిలో కార్మికుల కష్టాలను పరిశీలించండి...

అధికారులు,క్షేత్రస్థాయిలో వెళ్లి కార్మికులు అనుభవిస్తున్న కష్టాలను పరిశీలిస్తే వారి బాధలు అర్ధమవుతాయి. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను మరమత్తులకు గురై కదలనని, మెరాయిస్తున్న పుష్క్యాట్లతో తోసుకుంటూ వెళ్లడం ఎంతటి కష్టతరము,ఎంత ఇబ్బందో పాలకులు దృష్టి సారించాలి. తప్పని సరి పరిస్థితుల్లో వాటిని మేస్త్రులు, కార్మికులు సొంత నిధులు వెచ్చించి మరమత్తులు చేసుకోవడం అదనపు భారంగా మారుతుంది. మరోవైపు కార్మికులకు రక్షణ పరికరాలైన మాస్కులు, గ్లౌజులు, కొబ్బరినూనె, చెప్పులు, యూనిఫాం వంటివి ఎప్పుడు ఇస్తారో.. ఎవరికి తెలియని బ్రహ్మ రహస్యం. మరోవైపు పుష్క్యాట్లలో ఉండే డస్టు బిన్లు లేకపోవడంతో చెత్త నిల్వ చేసే కేంద్రాల్లో వేసినప్పుడు ట్రాక్టర్ వచ్చి చెత్త సేకరించే వరకు వ్యర్థాలు చుట్టు పక్కల పరిసరాల్లో పోగవడం వివాదాలకు దారి తీస్తుంది.ఇప్పటికైనా అధికారులు, పాలకులు పారిశుధ్య కార్మికుల కష్టాలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నారు.

## కమిషనర్ పి శ్రీహరిబాబు వివరణ....

దీనిపై మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు వివరణ కోరగా మూడుసార్లు టెండర్లు పిలవడం జరిగిందని ఎవరూ రాలేదని, మరోసారి టెండర్ పిలుస్తామని తెలిపారు.

# సిహెచ్చి ల సమస్యలను డిప్యూటీ సీఎం తక్షణమే పరిష్కరించాలి






కాకినాడ, మే 5 (నిజం ప్రతినిధి): ఏపీఎంసీఏ ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ అండ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ సిహెచ్చి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరుగుతున్న దీక్షకు సోమవారం ఉదయం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, నగర కార్యదర్శి టి.అన్నవరం సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సిహెచ్చిల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని, ఈరోజుకి 8 రోజు దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం నుండి స్పందన కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షకు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని, సిహెచ్చిల సమస్యలను గౌరవనీయులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గారు తక్షణమే పరిష్కరించాలని ఆయన అన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిహెచ్చీలను రెగ్యులర్ చేయాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23% వేతన సవరణ చేయాలని, పని ఆధారిత ప్రోత్సకాలను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం 35 వేల రూపాయలు చేయాలని, ఈపీఎఫ్ఓ పునర్ధించాలని, క్లినిక్ అద్దె బకాయిలు వెంటనే చెల్లించాలని, క్రమబద్ధీకరించాలని, నిర్దిష్టమైన జాబ్ కార్డు అందించాలని, ఎఫ్ ఆర్ సి నుండి సిహెచ్ఓ లకు మినహాయింపు ఇవ్వాలని, హెచ్ ఆర్ పాలసీ ఇంక్రిమెంట్, ట్రాన్స్ఫర్, ఎక్స్గ్రేషియా, పితృత్వ సెలవులు, తదితర డిమాండ్ల సాధనకే ఈ దీక్షలు జరుగుతున్నాయని ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని, సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, మండుటెండలో మహిళలు దీక్షలు చేస్తున్నారని, ఈ దీక్షలలోఏ ఒక్కరైనా ఎండ దెబ్బకు గురై అనారోగ్యానికి పాలైతే ప్రభుత్వం బాధ్యత వహించాలని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రాజు కమిటీ మెంబర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ పర్యటించిన మంత్రి నాదెండ్ల...

కాకినాడ, మే 5 (నిజం ప్రతినిధి):రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం పెద్దాపురం మండలం జే.తిమ్మాపురం, జగ్గంపేట మండలం కాట్రాపల్లి గ్రామాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షంతో కల్లాలలో తడిచిపోయిన ధాన్యాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామిబీ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పౌరసరఫరాలు, వ్యవసాయం, సహకార శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కల్లాల్లో ధాన్యం ఎండబెట్టుతున్న రైతులతో మాట్లాడి కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తుందని భరోసా కల్పించారు. భోజనం విరామం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ రూరల్ నియోజకవర్గం కాకినాడ రూరల్ మండలం చీడిగా హైవే రోడ్డుపై తడిచిపోయిన ధాన్యాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా రైతులకు అపార నష్టం కలిగిందన్నారు. ఈ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం బాధ్యత తీసుకుని కొనుగోలు చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి హడావిడిగా రైతులు ఎవరూ తొందరపడి దళారులు, మధ్యవర్తుల బారినపడి తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని మంత్రి హితవు పలికారు. కాకినాడ జిల్లాలో ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల ద్వారా 59 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కనుగోలు చేయడం జరిగిందన్నారు. 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు.



రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరకు మాత్రమే ప్రతి ఒక్క రైతు ధాన్యాన్ని అమ్ముకోవాలని ఆయన తెలిపారు. గత సంవత్సరం వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే 11 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కూటమి ప్రభుత్వం కనుగోలు చేసిందన్నారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదసరిగా 11 వేల 300 కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. కాకినాడ జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బందితోపాటు గోనె సంచలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ అకాల వరుసల ప్రభావం కొన్ని ప్రాంతాల మీద అధికంగా పడిందని రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎవరు అపోహలు నమ్మవద్దని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రి పర్యటనలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెడెం దొరబాబు, పౌరసరపల సంస్థ మేనేజర్ ఎం.దేవులా నాయక్, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, సహకార శాఖ అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రూపురేఖలు మార్చేస్తాం.. రూ. 2 లక్షల కోట్ల హైవే ప్రాజెక్టులు: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

రాష్ట్రంలో చేపట్టిన కొన్ని కీలక గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టుల వివరాలను గడ్కరీ తెలియజేశారు:ఇండోర్-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌వే: రూ. 17,000 కోట్లతో 770 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో తెలంగాణ పరిధిలో 136 కి.మీ. ఉంటుంది. రాష్ట్రంలోని పనులకు (రూ. 4,500 కోట్లు) నూరు శాతం అనుమతులు పూర్తయ్యాయని, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల గుండా వెళ్లే ఈ మార్గం మార్చి 2026 నాటికి పూర్తవుతుందని తెలిపారు. దీనివల్ల ఇండోర్-హైదరాబాద్ ప్రయాణ సమయం 20 గంటల నుంచి 10 గంటలకు తగ్గుతుంది.సూరత్-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే: 1,100 కి.మీ.ల ఈ మార్గం తెలంగాణ మీదుగా కూడా వెళ్తుందని, ఇది ఉత్తర-దక్షిణాలను కలుపుతూ కశ్మీర్ నుంచి కన్యాకుమారి కలను నెరవేరుస్తుందని అన్నారు. వచ్చే ఏడాది ఇది పూర్తవుతుందని, తెలంగాణలో 78 కి.మీ. మేర (పొరుగున ఉన్న కర్నూలును కలుపుతూ) ఉంటుందని చెప్పారు. దీనివల్ల సూరత్-చెన్నై మధ్య దూరం 300 కి.మీ., ప్రయాణ సమయం 28 గంటల నుంచి 17 గంటలకు తగ్గుతుంది.సూర్యాపేట-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే: హైదరాబాద్-విశాఖపట్నం కారిడార్‌లో భాగంగా రూ. 8,000 కోట్లతో 221 కి.మీ.ల ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఇందులో 164 కి.మీ. తెలంగాణలోని సూర్యాపేట, ఖమ్మం జిల్లాల గుండా వెళ్తుంది. దీనితో హైదరాబాద్-విశాఖ ప్రయాణ సమయం 12 గంటల నుంచి 6 గంటలకు తగ్గుతుందినాగ్‌పూర్-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే: రూ. 16,000 కోట్లతో 565 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో 401 కి.మీ. (రూ. 13,328 కోట్లు) తెలంగాణలోనే ఉంటుంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల మీదుగా వెళ్లే ఈ మార్గం నాగ్‌పూర్-విజయవాడ మధ్య దూరాన్ని 175 కి.మీ., ప్రయాణ సమయాన్ని 13 గంటల నుంచి 6 గంటలకు తగ్గిస్తుంది.హైదరాబాద్-పనాజీ కారిడార్: రూ. 20,000 కోట్లతో 563 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో 90 కి.మీ. తెలంగాణలోని మహబూబ్‌నగర్, జడ్చర్ల మీదుగా వెళ్లి జాతీయ రహదారి 44ను కలుస్తుంది. ఇది హైదరాబాద్-పనాజీ ప్రయాణ సమయాన్ని 15 గంటల నుంచి 7 గంటలకు తగ్గిస్తుంది. వీటితో పాటు భద్రాచలం, బాసర, మేడారం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానించనున్నట్లు తెలిపారు. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులతో తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు రవాణా మరింత సులభతరం కానుందని అన్నారు.కొమరం భీమ్ ఆసిఫాబాద్, పక్కనున్న జిల్లాల వెనుకబాటుతనాన్ని ప్రస్తావించిన గడ్కరీ, వాటి అభివృద్ధికి నీరు, విద్యుత్, రవాణా, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉన్న చోట) తాను చేపట్టిన నీటి సంరక్షణ పనులను గుర్తుచేస్తూ, తెలంగాణలోని డ్యామ్‌లు, నీటి వనరుల పూడికను ఉచితంగా తీసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంలో సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.పర్యావరణ పరిరక్షణ, రవాణా ఖర్చు తగ్గింపు లక్ష్యంగా పెట్రోల్ వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యుత్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేదన్న రేవంత్ రెడ్డి

కానీ అప్పు పుట్టడం లేదు. ఎవరూ బజారులో నమ్మడం లేదు. స్వీయ నియంత్రణలే దీనికి పరిష్కారం. ఉన్నంతలో గౌరవంగా సంసారాన్ని నడిపితే మనల్ని బజారులో ఎవరైనా నమ్ముతారు. వీధికెక్కి రచ్చ చేసుకుంటే కుటుంబం పరువు బజారులో పడినట్లు మన పరిస్థితి అలాగే ఉంటుంది. ఉద్యోగ సంఘ నాయకులు దీనిని ఆలోచించాలి. ఉద్యోగ సంఘ నాయకులారా, రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం. పరువును బజారున పడేస్తామంటే కుటుంబ పెద్దగా నద్దు అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను"ధరలు పెంచకుండా కొత్త కోరికలు నెరవేర్చడంసంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ధరలు పెంచితేనే పథకాలు అమలు చేయడానికి వీలవుతుందని అన్నారు. ధరలు పెంచకుండా, ఇప్పుడు ఉన్న పథకాలు ఆపకుండా కొత్త కోరికలు నెరవేర్చడం కుదరదని ఉద్యోగ సంఘాల నాయకులకు దిమాండును ఉద్దేశించి అన్నారు.తనను కోసినా ఈ రాష్ట్రానికి రూ. 18,500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం లేదని అన్నారు. ఖర్చులకు మాత్రం రూ. 22,500 కోట్లు అవసరమని చెప్పారు. ఇప్పుడు ఏ పథకం ఆపాలో చెప్పాలని ప్రశ్నించారు. విద్యుత్ సబ్సిడీని తీసేద్దామా లేక ఇంకేం చేద్దామని నిలదీశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధర్నాలు, దీక్షలు చేస్తే ఉన్న ప్రభుత్వ వ్యవస్థ కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థికంగా మరింత దివాళా రాష్ట్రంగా మారిపోతామని అన్నారు..

# భారత రక్షణ శాఖ వెబ్‌సైట్లపై పాకిస్థాన్ హ్యాకర్ల దాడి

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, పాకిస్థానీ హ్యాకర్లు భారత రక్షణ రంగ వెబ్‌సైట్లను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ సైబర్ దాడుల వల్ల రక్షణ సిబ్బందికి సంబంధించిన సున్నితమైన సమాచారం, లాగిన్ వివరాలు హ్యాకర్ల చేతికి చిక్కి ఉండవచ్చని రక్షణ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్ (ఎంఈఎస్), మనోహర్ పారికర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ (ఎంపీ-ఐడీఎస్ఏ)లకు చెందిన కీలక సమాచారాన్ని హ్యాక్ చేసినట్లు 'పాకిస్థాన్ సైబర్ ఫోర్స్' అనే ఎక్స్ ఖాతా ప్రకటించింది. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్మర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ వెబ్‌సైట్‌పై కూడా దాడికి యత్నించినట్లు సమాచారం. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ఆ వెబ్‌సైట్‌ను ఆఫ్‌లైన్‌లో ఉంచి, జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి అధికారులు పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహిస్తున్నారు.పాకిస్థాన్ ప్రేరేపిత హ్యాకర్ల నుంచి మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని భావిస్తున్న సైబర్ సెక్యూరిటీ నిపుణులు నిఘా ఉంచారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులను అడ్డుకునేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలను పటిష్టం చేస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో నిలిపివేయబడిన 'పాకిస్థాన్ సైబర్ ఫోర్స్' ఖాతా గతంలో ఆర్మర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ వెబ్ పేజీ చిత్రాన్ని పోస్ట్ చేసింది. అందులో భారత ట్యాంక్ స్థానంలో పాకిస్థాన్ ట్యాంక్‌ను మార్ఫింగ్ చేసినట్లు కనిపించింది.మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్ డేటాను హ్యాక్ చేశామని, మీ భద్రత ఓ భ్రమ అని పేర్కొంటూ కొందరు రక్షణ సిబ్బంది పేర్లతో మరో పోస్ట్ చేసింది. ఐడీఎస్ఏ వెబ్‌సైట్ నుంచి 1,600 మంది యూజర్లకు చెందిన 10 జీబీకి పైగా డేటాను సేకరించినట్లు కూడా ఈ హ్యాకర్ల బృందం ప్రకటించింది.

# కలెక్టర్ కార్యాలయానికి 351 అర్జీలు

కాకినాడ, మే 5 (నిజం ప్రతినిధి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోరకు ప్రజల నుండి అందిన అర్జీలపై సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను త్వరితగతిన అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ జె.మనిషా , హౌసింగ్ పి డి ఎన్.వి వి సత్యనారాయణ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామలక్ష్మి , సి పి ఓ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈ డి శ్రీనివాసరావు లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆయన సావధానంగా ఆలకించి, వారి అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణ తొలగింపు, ఉపాధి కల్పన, సదరమ్ సర్టిఫికెట్ల జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ప్రజల నుండి 351 అర్జీలు అందగా వాటన్నిటినీ పిజిఆర్ఎస్ పోర్టల్ లో ఆన్ లైన్లో అప్ లోడ్ చేసి, అర్జీదారులకు రశీదులు అందజేసారు. ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని నిర్దిష్ట కాలపరిమితి లోపు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని డి ఆర్ ఒ అధికారులను ఆదేశించారు.



కార్యక్రమం లో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతన బోర్డును తక్షణమే నియమించాలి

కాకినాడ ,మే 5 (నిజం ప్రతినిధి): ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ సెల్ లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, నగర కార్యదర్శి అన్నవరం, శ్రీనివాస్, సూరిబాబు తదితరులు ఆధ్వర్యంలో డి.ఆర్.ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనాలు 35 వేల రూపాయలు మంజూరు చేయాలని, కనీస వేతన బోర్డును తక్షణమే నియమించాలని ప్రసాద్ అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలు అనుగుణంగా విద్య, వైద్యశాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో పెరుగుతున్న అవసరాలు, ఇంటి అద్దెలు తదితర అవసరాలకు అనుగుణంగా ఒక కుటుంబ గౌరవప్రదంగా జీవించాలంటే నెలకు కనీసం 35 వేల రూపాయలు అవసరమని ఏఐటియుసి జాతీయస్థాయి వర్క్ షాప్ నిర్ధారించిందని, ఈ కనీస వేతనం అమలుకు రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన జరుగుతున్నాయని ఆయన అన్నారు. కనీస వేతనం 35 వేల రూపాయల అమలు చేసేవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని, వినిమయ ధరల సూచన మేరకు కరువు భత్యం ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్లో కనీస వేతనాలు బోర్డును తక్షణమే నియమించాలని, కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరిపి కనీస వేతనాలు తక్షణమే 1ప్రకటించాలని, కార్మిక శాఖ ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని



పటిష్టవంతంగావించి కనీస వేతన చట్టాలు అమలుకు భరోసా కల్పించాలని, అనేక రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో 12 మాసాలకు పైగా వేతనాలు చెల్లింపులు బకాయిలు పెట్టారని, వేతన బకాయిలన్నిటిని తక్షణమే చెల్లించాలని, కార్మికుల జీతాలకు ప్రతినెలా ఒకటో తేదీన చెల్లించాలని, కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ పోరాటాలు కొనసాగుతుందని ఆయన అన్నారు. దీనిలో సతీష్, శేఖర్, శ్రీనివాస్, నాని, కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

ఒకేసారి బహుళ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాలు, రక్షణ సరఫరాలకు అంతరాయం కలగకుండా చూసే చర్యలపై కూడా చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత వారం రోజులుగా ప్రధాని మోదీ త్రివిధ దళాధిపతులు, ఇతర ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.ఈ సమావేశం జరిగిన రోజే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జపాన్ రక్షణ మంత్రి జనరల్ నకతానితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉగ్రవాదంతో సహా ప్రాంతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్‌కు సహకరిస్తామని జపాన్ పునరుద్ఘాటించింది.ఇదిలావుండగా, నియంత్రణ రేఖవెంబడి పాకిస్తాన్ గత 11 రోజులుగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. గత రాత్రి కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ సహా పలు ప్రాంతాల్లో పాక్ దళాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాయని భారత సైన్యం పేర్కొంది.

# బీజేపీకి ఇన్నాళ్లకు జ్ఞానోదయం అయ్యింది: షర్మిల

సామాజిక న్యాయాన్ని స్థాపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తోందని షర్మిల గుర్తుచేశారు. కులాల వారీగా గణాంకాలు సేకరించిన తర్వాత, అవసరమైతే రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని కూడా రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు. వాస్తవానికి ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణనతో పాటు కులగణన కూడా జరగాల్సి ఉందని, 1951 నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతోందని, చివరిసారిగా 2011లో జరిగిందని ఆమె వివరించారు. 2021లో జరగాల్సిన జనగణనతో పాటు కులగణనను కూడా బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. తమ పార్టీ నిరంతర ఒత్తిడి కారణంగానే ఇప్పుడు కేంద్రం ఈ దిశగా అడుగులు వేయాల్సి వచ్చిందని షర్మిల స్పష్టం చేశారు.కులగణన చేపట్టడం అనేది బీజేపీ ప్రాథమిక సిద్ధాంతాలకు వ్యతిరేకమని షర్మిల విమర్శించారు. బీజేపీ ఎజెండా మతాల ఆధారంగా గణన చేసి, ప్రజల మధ్య చిచ్చు పెట్టడమేనని ఆరోపించారు. కులగణన జరిగితే తమ మత గణన రాజకీయాలకు ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశంతోనే ఇన్నాళ్లు బీజేపీ దీనికి అంగీకరించలేదని విమర్శించారు. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాలు కులగణన దిశగా అడుగులు వేయడం, దేశవ్యాప్తంగా దీనికి డిమాండ్ పెరగడంతో బీజేపీపై రాజకీయ ఒత్తిడి పెరిగిందని, అందుకే ప్రస్తుత నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని విశ్లేషించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రక్రియపై తక్షణమే స్పష్టమైన కాలపరిమితితో కూడిన ప్రణాళికను (టైమ్ బాండ్) ప్రకటించాలని షర్మిల డిమాండ్ చేశారు. అదేవిధంగా, రిజర్వేషన్ల పరిమితి అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కులగణనను ఏ పద్ధతిలో, ఏ ఫార్మాట్‌లో నిర్వహించబోతున్నారో పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రధాని మోదీ కార్యాలయానికి వెళ్లిన రాహుల్ గాంధీ

కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) తదుపరి డైరెక్టర్‌ను ఎంపిక చేసే ప్రక్రియ ఊపందుకుంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ సమావేశం కొద్దిసేపటి క్రితం ప్రారంభమైంది. ఈ కీలక సమావేశంలో పాల్గొనేందుకు లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కార్యాలయానికి (పీఎంవో) చేరుకున్నారు.సీబీఐ డైరెక్టర్‌ను ఎంపిక చేసే అధికారం త్రిసభ్య కమిటీకి ఉంటుంది. ఈ కమిటీలో ప్రధానమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించగా, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ), లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురు సభ్యుల కమిటీ సమావేశమై తదుపరి సీబీఐ చీఫ్ అభ్యర్థిని ఖరారు చేయనుంది.సీబీఐ డైరెక్టర్ పదవీకాలం సాధారణంగా రెండేళ్లు ఉంటుంది. అయితే, ప్రత్యేక పరిస్థితుల్లో దీనిని ఐదేళ్ల వరకు పొడిగించే వెసులుబాటు చట్టంలో ఉంది. ప్రస్తుత సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీకాలం ఈ నెల (మే) 25వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త డైరెక్టర్ ఎంపిక అనివార్యమైంది.కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ప్రవీణ్ సూద్, గతంలో ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేశారు. సుబోధ్ కుమార్ జైస్వాల్ స్థానంలో ఆయన 2023 మే నెలలో సీబీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు ఆయన పదవీకాలం పూర్తికావస్తుండటంతో, కొత్త డైరెక్టర్ ఎంపిక కోసం ఈ సమావేశం జరుగుతోంది. ఈ భేటీలో ఎవరి పేరు ఖరారవుతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# మీడియా ప్రతినిధులను ఎల్‌ఓసీ వద్దకు తీసుకెళ్లిన పాకిస్థాన్ మంత్రి

నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) సమీపంలో ఉగ్రవాద శిబిరాలు ఉన్నాయంటూ భారత్ చేస్తున్న ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణల్లో వాస్తవం లేదని నిరూపించే ప్రయత్నంలో భాగంగా, పాక్ సమాచార, ప్రసార శాఖ మంత్రి అతావుల్లా తరార్ కొందరు స్థానిక, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులను నియంత్రణ రేఖ వద్దకు తీసుకెళ్లారు.పాకిస్థాన్ సమాచార శాఖ ప్రత్యేకంగా ఈ పర్యటనను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మంత్రి తరార్, మీడియా ప్రతినిధులకు కొన్ని ప్రాంతాలను చూపించారు. వీటినే భారత్ ఉగ్రవాద శిబిరాలుగా ఆరోపిస్తోందని, కానీ అవన్నీ సాధారణ పౌర నివాస ప్రాంతాలని ఆయన స్పష్టం చేశారు. పర్యటనలో భాగంగా జర్నలిస్టులు అక్కడి స్థానిక ప్రజలతో మాట్లాడేందుకు కూడా అవకాశం కల్పించారు.సంతరం మంత్రి అతావుల్లా తరార్ మీడియాతో మాట్లాడుతూ, భారత్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని అన్నారు. తాము అన్ని వాస్తవాలను జాతీయ, అంతర్జాతీయ మీడియా ముందు ఉంచామని తెలిపారు. పాకిస్థాన్ ఒక బాధ్యతాయుతమైన దేశమని, శాంతిని కాంక్షిస్తుందని ఆయన పేర్కొన్నారు. తమ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు పాకిస్థాన్ ఎంత దూరమైనా వెళ్తుందని, ఎలాంటి చర్యకైనా సిద్ధంగా ఉంటుందని తరార్ వ్యాఖ్యానించారు.